www.prajanaava.in

Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 8 | వెల రూ.5.00

Published from: Karimnagar, Circulated to : **Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar**

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 296 | గురువారం | 24 ఏప్రిల్, 2025

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
✆ : 99484 33277 / 7288825681



04

## ఉగ్రవాదులను ఊరికే వదలం

- తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు..
- ఘాటుగా హెచ్చరించిన రాజ్‌నాథ్ సింగ్

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడి ఘటనకు బదులు తీర్చుకుంటామని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్‌పై కుట్ర పన్నుతున్న వారిని ఊరికే వదలబోమన్నారు. దాడికి భారత్ గట్టిబదులిస్తుందని ఉగ్రవాదులను హెచ్చరించారు.

# మృతులకు అమిత్‌షా నివాళి



**బాధితులకు ఓదార్పు**

అండగా ఉంటామని భరోసా

హెల్ప్ లైన్ నెంబర్లు విడుదల..





జమ్మూ కశ్మీర్ అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గాంలో ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఘన నివాళులర్పించారు. గురువారం శ్రీనగర్‌లోని పోలీస్ కంట్రోల్ రూమ్ వద్ద ఉంచి ఆ యా మృతదేహాల వద్ద పుష్ప గుచ్చాలు ఉంచి వారికి ఆయన నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. వారిని ఓదార్చారు. ఈ ఘటనపై వివరాలను కేంద్ర మంత్రి అమిత్ షా వారిని అడిగి స్వయంగా తెలుసుకొన్నారు. ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని వారికి ఈ సందర్భంగా కేంద్ర మంత్రి భరోసా ఇచ్చారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని తమ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో విడిచి పెట్టదని వారికి ఆయన స్పష్టం చేశారు.

- శ్రీనగర్, ఏప్రిల్ 23

వివరాలు 4వ పేజీలో



02

## పహల్గామ్ ప్రతీకారం

బారాముల్లా ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదుల హతం



## ఎన్నికల కేసు కొట్టివేతకు రేవంత్ పిటిషన్

02

## మీనాక్షి నటరాజన్‌తో రాజగోపాల్ భేటీ





## అఘోరీకి షాక్!

లింగ నిర్ధారణ పరీక్షలు న్యాయమూర్తి ఆదేశాలు

02

# అందరి ఆమోదంతోనే భూ భారతి

- భూముల సమస్యలకు చెక్ పెట్టేలా మార్పులు
- భూ భారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి



**ప్రజానావ సూర్యాపేట:** భూ భారతి చట్టాన్ని అందరి ఆమోదంతోనే అమలు చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కొంతమంది వీఆర్వోలు కేసీఆర్ చెప్పిన పనులు చేయలేదని అర్ధరాత్రికి రాత్రి వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారన్నారు. త్వరలో రెవిన్యూ వ్యవస్థలో జీపీఏ వ్యవస్థను తీసుకొస్తామని అన్నారు. జిల్లాలో జరిగిన భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. నూతనకల్ మండల కేంద్రంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏదైనా కొత్త చట్టం తీసుకొస్తే ప్రజలకు ఉపయోగపడాలి కాని భారంగా మారకూడదన్నారు. దొరగారి గొప్పతనం.. స్వార్థం కోసం.. నలుగురు

మిగతా 2 లో



## తెలంగాణలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

02

- ఉత్తర తెలంగాణలో 45 డిగ్రీలకు చేరిక

## దిగొచ్చిన బంగారం ధరలు

02

3వేలకు పైగా తగ్గిన రేట్లు



## బట్టతల మందు

- భారీగా తరలివచ్చిన బట్టతల బాధితులు
- ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

02



## పార్టీ పదవుల్లో సీనియర్లకే పెద్దపీట

- పీసీసీ అబర్వర్ల సమావేశంలో మీనాక్షి వెల్లడి
- సమావేశానికి రానివారి పేర్లు తొలగింపు

02



## జనతా గ్యారేజ్‌లా తెలంగాణ భవన్

3లో

- బాధితులకు అండగా గులాబీ జెండా
- రజతోత్సవ వేడుక ఏర్పాట్లను పరిశీలించిన కేటీఆర్
- కాశ్మీర్ ఉగ్రదాడి మృతులకు నివాళి



# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

2 గురువారం 24 ఏప్రిల్ 2025


# అందరి ఆమోదంతోనే భూభారతి

మొదటి పేజీ తరువాయి

వ్యక్తులు.. నాలుగు గోడల మధ్య కూర్చొని ధరణి చట్టం తీసుకొచ్చారని.. ధరణి అమలు చేసే సమయంలో వంద రోజులు రిజిష్ట్రేషన్లు జరగలేదన్నారు. గత ప్రభుత్వంలో కబ్జా చేసిన ప్రభుత్వ భూములను.. అక్రమ పట్టాలను రద్దు చేస్తామన్నారు. భూభారతిపై రైతులు అవగాహన కల్పించేందుకే అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని.. భూభారతి చట్టంలో తహశీల్దార్ నుంచి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలు పరిష్కరించేందుకు వెసులుబాటు కల్పిస్తామన్నారు. భూమి రిజిస్ట్రేషన్ కు ముందు తప్పనిసరిగా భూ సర్వే చేసి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుదని.. భూభారతి పోర్టల్‌లో అన్ని సమస్యలకు స్వయంగా దరఖాస్తు చేసుకునేలా రూపొందించారు. భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. భూ సమస్యలు పరిష్కరించేందుకు అధికారులే ప్రజల వద్దకు వస్తారని.. భూములున్న ఆసాములు, రైతులు తమ భూమి భద్రంగా ఉందని గుండెపై చేయి వేసుకుని నిద్దురపోవాలన్న లక్ష్యంతో భూభారతి రూపొందించామన్నారు. రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నామని, ఒక్క రూపాయి ఫీజు లేకుండా భూ సమస్యలను పరిష్కరిస్తామని.., అధికారులనే క్షేత్రస్థాయికి పంపిస్తున్నామన్నారు. నెలాఖరులోగా నాలుగు మండలాల్లో అన్ని వివరాలు సేకరించి, జూన్ 2న పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నా రు. మే1వ తేదీ నుంచి మరో 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకుని భూభారతిని అమలు చేస్తామన్నారు. పైలెట్ మండలాల్లో క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారంకోసం ఏమైనా సూచనలు వస్తే నియమనిబంధనల్లో మార్పులు, చేర్పులు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అనాలోచనతో 2020 ధరణి చట్టాన్ని తీసుకొచ్చి... ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ధరణి చట్టాన్ని తీసుకొచ్చిన మూడేళ్ల వరకు నియమ నిబంధనలు రూపొందించలేదని... విధివిధానాలు స్పష్టంగా తెలియజేయలేదని.. కేసీఆర్ నోట ఏది వస్తే ఆ మాట ప్రకారమే నడుచుకుందన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందుల నుంచి విముక్తి చేసేందుకు ఇందిరమ్మ రాజ్యంలో 2025లో భూభారతి చట్టాన్ని తెచ్చామన్నారు. ఏ చట్టమైన ప్రజలకు చుట్టంలాగా, భద్రత కల్పించేలా ఉండాలే తప్ప ప్రజలకు శాపంగా మారకూడదన్నారు. ధరణి పేరుతో భూములు లాక్కున్న వారిపై చర్య లు ఉంటాయని, రాష్ట్రంలో అన్ని రెవెన్యూ గ్రామాలకు అధికారులను నియమిస్తామని మంత్రి తెలిపారు. మే10వ తేదీలోగా సర్వేయర్లు, వీఆర్వోలు, వీఆర్ఏలే మండలాలకు వస్తారని తెలిపారు. గ్రామాల్లో భూదాన్, వక్ఫ్, ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే నేరుగా ఫిర్యాదు చేసే అవకాశం ఈ చట్టంలో ఉందని, ఇందుకు సంబంధించిన సమాచారం రెవెన్యూ మంత్రి, కార్యదర్శి వద్దే ఉంటు-ందన్నారు. అధికారులు ఉద్దేశ్యపూర్వకంగా తప్పులు చేస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సాదాబైనామాలన కింద ఆన్‌లైన్‌లో ఉన్నటు-వంటి అర్హత గల దరఖాస్తులను పరిష్కరిస్తామన్నారు. మే నెల నుంచి ఇళ్లను ప్రారంభించేందుకు ప్రోసిడింగ్స్ అందిస్తామన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా ప్రభుత్వం రైతుభరోసా, రుణమాఫీ, మహాలక్ష్మి, సబ్సిడీగ్యాస్, సన్నబియ్యం పంపిణీ, ఆరోగ్యశ్రీ, రాజీవ్ యువ వికాసం, తదితర పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు.సదస్సులో మంత్రి పొంగులేటితో పాటు-, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే సామేలు, కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ పాల్గొన్నారు.





## అఘోరీకి లింగ నిర్ధారణ పరీక్షలు

**ప్రజానావ, సంగారెడ్డి:** చీటింగ్ కేసులో అరెస్టయిన అఘోరీకి సంగారెడ్డి జైలు అధికారులు షాక్ ఇచ్చారు. ఆడ, మగ తేలకుండా ఏ బ్యారక్‌లోనూ ఉంచలేమంటూ అధికారులు తేల్చి చెప్పారు. అఘోరీని తిరిగి పంపించిన సంగారెడ్డి జైలు అధికారులు.. లింగ నిర్ధారణ జరిగితే గాని ఇక్కడ ఉంచుకోలేమని స్పష్టం చేశారు. న్యాయమూర్తి ఆదేశాల మేరకు డాక్టర్ల వైద్య పరీక్షల అనంతరం లింగ నిర్ధారణ జరిగే అవకాశం ఉంది. పరీక్షల తర్వాత చంచల్ గూడ జైలుకు తరలించే అవకాశం ఉంది. కాగా, తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన అఘోరీని పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఓ మహిళను మోసం చేసిన కేసులో అఘోరీని చేవెళ్ల కోర్టులో హాజరుపర్చగా.. న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు. మరో వైపు, సంగారెడ్డి జైలుకు తరలిస్తున్న సమయంలో అఘోరీ అరుపులతో హడావుడి చేశాడు. తన భార్య వర్షిణిని తనతోనే ఉంచాలంటూ పట్టుబట్టాడు.



## బట్టతలకు మందు అంటూ ప్రచారం

### భారీగా తరలివచ్చిన బట్టతల బాధితులు

### ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**ప్రజానావ, హైదరాబాద్:** హైదరాబాద్ ఉప్పల్‌లో బట్టతల మందు కోసం బాధితులు క్యూ కట్టారు. ఉప్పల్ బాగాయత్‌లో ఏర్పాటు చేసిన శిబిరం.. వేలాది మంది బట్టతల బాధితులతో నిండిపోయింది. వెయ్యి రూపాయలు పెట్టి బట్టతలకు బాధితులు మందు తీసుకున్నారు. 300 ఎంట్రీ ఫీజు.. 700 ఆయిల్ కాస్ట్ అంటూ హరీశ్ అనే వ్యక్తి భారీగా డబ్బులు వసూళ్లు చేసాడు. ఢిల్లీ నుంచి ఫ్రాంచైజ్ తీసుకొని బట్టతలకు ఆయిల్ ఇస్తామంటూ మోసానికి పాల్పడుతున్న హరీష్, వినోద్, రాజశేఖర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గతంలో కూడా బట్టతలపై వెంట్రు-కలు మొలిపిస్తానని ఓ యువకుడు పాతబస్తీలో హల్‌చల్ చేసిన సంగతి తెలిసిందే. ఢిల్లీకి చెందిన వకీల్ గత కొంత కాలంగా పాతబస్తీ రామనాస్పుర రోడ్డులో కింగ్ పేరుతో కటింగ్ షాపును నిర్వహిస్తున్నాడు. నెల రోజుల నుంచి బట్టతలపై జుట్టు- మొలిపిస్తానంటూ ప్రచారం చేయడంతో పెద్ద ఎత్తున యువకులు క్యూలో నిలబడి మందు పెట్టించుకున్నారు. ఈ వార్త సోషల్ మీడియాలో కూడా వైరల్‌గా మారింది. వకీల్ మొదట బట్టతల గుండు కొట్టి రూ.100 తీసుకొని తర్వాత జుట్టు- మొలిపించేందుకు కెమికల్‌ను బట్టతలపై రాసేవాడు. ఉన్న కాస్త జుట్టు- కూడా పోయిందంటూ ఆందోళనకు గురయ్యారు.

## ఎన్‌కౌంటర్‌లో ఉగ్రవాదుల హతం

**శ్రీనగర్, ఏప్రిల్ 23:** జమ్మూకశ్మీర్‌లో మరోసారి కాల్పుల మోత మోగింది. కుల్గామ్‌లో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య భీకరంగా ఎదురు కాల్పులు కొనసాగాయి. భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించేందుకు ప్రయత్నించిన ఇద్దరు ఉగ్రవాదుల్ని భారత్ సైన్యం మట్టుబెట్టిన కొన్ని గంటలకే తంగ్‌మార్గ్ ప్రాంతంలో ఈ ఎదురు కాల్పులు జరుగుతున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' కీలక కమాండర్ భద్రతా బలగాలకు చిక్కినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. నిన్నటి పహల్గాం ఘటనకు పాల్పడింది తామేనంటూ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' ప్రకటించుకున్న సంగతి తెలిసిందే. మరోవైపు నేటి తెల్లవారుజామున ఇద్దరు ఉగ్రవాదులు భారత్‌లోకి చొరబడేందుకు యత్నిస్తుండగా.. వారిని సైన్యం కాల్చి చంపింది. ఎన్‌కౌంటర్ అనంతరం భారీగా మందుగుండు సామగ్రి, ఆయుధాలు, పాకిస్థాన్ కరెన్సీ భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.

## పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

### ఉత్తర తెలంగాణలో 45 డిగ్రీలకు చేరిక

**ప్రజానావ, హైదరాబాద్:** తెలంగాణలో భారీ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. ఉత్తర తెలంగాణ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కొమరం భీమ్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలకు రెడ్‌అలర్ట్ ప్రకటించింది. రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు- వాతావరణ శాఖ పేర్కొంది. రెడ్ అలర్ట్ జారీ చేసిన తొమ్మిది జిల్లాలు మినహా మిగిలిన జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాత్రి కనిష్ఠ ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర వడగాల్పుల ప్రభావం ఉందని.. ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, కామారెడ్డి, మెదక్ మహబూబ్‌నగర్ జిల్లాలకు వడ గాల్పుల హెచ్చరికలను వాతావరణ శాఖ జారీ చేసింది.

## మీనాక్షి నటరాజన్‌తో రాజగోపాల్ భేటీ

### జానారెడ్డిపై వ్యాఖ్యలకు వివరణ ఇచ్చినట్లు సమాచారం



**ప్రజానావ, హైదరాబాద్:** గాంధీ భవన్‌లో ఇంఛార్జి మీనాక్షి నటరాజన్‌తో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బుధవారం భేటీ అయ్యారు. వారం క్రితం జానారెడ్డిపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. తనకు మంత్రి పదవి రాకుండా మాజీ మంత్రి జానారెడ్డి ధృతరాష్ట్రుడి పాత్ర పోషిస్తున్నాడంటూ తీవ్ర వ్యాఖ్యలే చేశారు అయితే, జానారెడ్డి ఎపిసోడ్‌పై రాజగోపాల్‌రెడ్డి.. బుధవారం స్పందించారు. 'జానారెడ్డి అంటే నాకు గౌరవం. ఆయన మా పార్టీ సీనియర్ నేత. జానారెడ్డి రాసిన లెటర్‌పై ఒక సభలో మాట్లాడాను. మంత్రి పదవి పార్టీ తీసుకోవాల్సిన నిర్ణయం అంటూ రాజగోపాల్‌రెడ్డి చెప్పుకొచ్చారు. కాగా, మంత్రి వర్గ విస్తరణపై సీఎం రేవంత్‌రెడ్డి గట్టి హెచ్చరికలే చేశారు. పార్టీ లైన్ దాటితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యేలకు వార్నింగ్ ఇచ్చారు. సీఎల్పీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పదవులు ఎవరికి ఇవ్వాలనేది అధిష్టానం చూసుకుంటుంది. మంత్రి పదవి కోరే వాళ్లు మాట్లాడితే వారికే నష్టం. ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దు. అలా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కుంటారు' అంటూ రేవంత్ తేల్చి చెప్పారు. మంత్రివర్గ విస్తరణపై అధిస్థానం నిర్ణయమే ఫైనల్. మంత్రివర్గ విస్తరణపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదన్నారు. ఈ క్రమంలో రాజగోపాల్ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఎన్నికల కేసు కొట్టివేతకు రేవంత్ పిటిషన్



**ప్రజానావ, హైదరాబాద్:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసు కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. గతేడాది ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ నిర్వహించిన సభలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై భాజపా నేత కాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం దావా వేశారు. భాజపాకు పరువు నష్టం కలిగేలా రేవంత్ రెడ్డి మాట్లాడారంటూ ఫిర్యాదు చేశారు. కాసం పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రజాప్రతినిధుల కోర్టు.. విచారణలో భాగంగా సాక్షుల వాంగ్మూలం నమోదు చేసింది. భాజపా మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో చెప్పారని కాసం తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై ప్రజాప్రతినిధుల కోర్టు విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రసంగం ఆడియో, వీడియో క్లిప్పింగ్‌లను సైతం కాసం కోర్టుకు సమర్పించారు. దీంతో విచారణలో ఉన్న ఈ కేసును కొట్టేయాలని సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. కేసు విచారణ చేపట్టవద్దని, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అలాగే, కోర్టు హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది.

## దిగొచ్చిన బంగారం

### 3వేలకు పైగా తగ్గిన రేట్లు



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 23:** అంతర్జాతీయ పరిణామాలతో దేశీయ మార్కెట్‌లో ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరిన బంగారం ధర బుధవారం కాస్త దిగొచ్చింది. 10 గ్రాముల పుత్తడి ధర దాదాపు రూ.3వేలు తగ్గింది. బుధవారం 11 గంటల సమయంలో బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,700గా ఉంది. అటు- వెండి ధర కూడా స్వల్పంగా తగ్గింది. బులియన్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.98,720గా ఉంది. మంగళవారం నాటి మల్టీ కమోడిటీ- ఎక్స్ఛేంజీ ట్రేడింగ్‌లో జూన్ నెల డెలివరీ కాంట్రాక్ట్ ధర ఇంట్రాడేలో రూ.99,358 వద్ద సరికొత్త రికార్డును తాకిన సంగతి తెలిసిందే. బుధవారం ఈ ధర కూడా తగ్గుముఖం పట్టింది. నేడు రూ.96,500 వద్ద ప్రారంభమైన ఈ ధర.. ఇంట్రాడేలో రూ.95,457 వద్ద కనిష్ఠాన్ని తాకింది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఔన్సు బంగారం ధర 3,320.40 డాలర్లు పలికింది. నిన్న ఈ ధర 3,467 డాలర్లు దాటింది. చైనాతో వాణిజ్య ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సానుకూల వ్యాఖ్యలు చేయడంతో అగ్రరాజ్య మార్కెట్లు- లాభాలను దక్కించుకున్నాయి. డాలర్ విలువ కూడా బలపడుతోంది. ఈ పరిణామాలన్నీ బంగారం ధరపై ప్రభావం చూపించాయని నిపుణులు చెబుతున్నారు. వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం, అంతర్జాతీయ మార్కెట్లు- పసిడి ధరను ప్రభావితం చేస్తున్నాయి. సాంకేతికంగా చూస్తే.. రానున్న రోజుల్లో పుత్తడి మరింత దిగి రావొచ్చని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. మరోవైపు ఏప్రిల్ 30న అక్షయతృతీయ నాటికి బంగారం ధరలు తగ్గకపోతే అమ్మకాలపై ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.




## పార్టీ పదవుల్లో సీనియర్లకే పెద్దపీట

**ప్రజానావ, హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీ పదవుల్లో సీనియర్లకు పెద్ద పీట వేయనున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జీ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో బుధవారంగాంధీభవన్ లో పీసీసీ అబ్జర్వర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి 70 మంది అబ్జర్వర్లను ఆహ్వానించగా.. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితోపాటు మరో ఐదుగురు రాలేదు. దీంతో వారని ఆ పదవి నుంచి తొలగించారు. అదే విధంగా మీటింగ్ కు ఆలస్యంగా వచ్చిన వారిపైనా వేటు- పడింది. 2017 నుంచి పార్టీలో ఉన్న వారికే పదవులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. మండల, బ్లాక్ అధ్యక్షుల నియామకం కోసం జిల్లాకు ఇద్దరు అబ్జర్వర్లను నియమిస్తున్నట్టు కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. ప్రతి మండలం నుంచి పార్టీ మండలాధ్యక్ష పదవి కోసం ఐదుగురి పేర్లను పంపాలని సూచించారు. అదే విధంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం మూడు పేర్లను పీసీసీకి పంపాలని అబ్జర్వర్లకు మీనాక్షి నటరాజన్ సూచించారు. పార్టీ నాయకత్వంలో మహిళల ప్రాతినిధ్యం పెరగాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి చాలా చరిత్ర ఉందని, బ్రిటీష్ వాళ్లతో పోరాటం చేసిందని అన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని, జాతీయ స్థాయి ఆలోచనలతోనే ముందుకు పోతుందని అన్నారు. గాంధీ సిద్ధాంతాలతోనే పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత పటిష్టత గ్రామస్థాయి నుంచి జరగాలని అన్నారు. ఈ విషయంలో పార్టీ నాయకత్వం చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని గుజరాత్ మోడల్ గా చేపట్టాలని అధినాయకత్వం నిర్ణయించిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను విస్తారంగా జనంలోకి పోవాలని అన్నారు. సిద్ధాంత పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశంలోనే మొదటి సరిగా తెలంగాణ లో కులగణన, 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మకమని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనం ప్రజల్లోకి విస్తృతంగా తీస్కెళ్లాలని అన్నారు. ఏప్రిల్ 25 నుంచి 30వ తేదీ వరకు జిల్లా స్థాయి సమావేశాలు జరగనున్నాయని ప్రకటించింది. ఈ సందర్భంగా ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ జాతీయ పార్టీ జాతీయ స్థాయి ఆలోచనలతో పార్టీ పని చేస్తుంది.. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత పటిష్టత గ్రామస్థాయి నుంచి జరగాలి అని సూచనలు చేసింది. ఈ విషయంలో పార్టీ నాయకత్వం చాలా చిత్తశుద్ధితో సీరియస్ గా పని చేయాలని హెచ్చరించింది. ఈ దేశంలోనే మొదటి సరిగా తెలంగాణలో కుల గణన చేసి 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మక నిర్ణయం అన్నారు. అలాగే, దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.. అయితే, దేశంలో మోడీ సర్కార్, గత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మన ప్రభుత్వం చేపట్టింది.. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనం ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అని మీనాక్షి నజరాజన్ పేర్కొన్నారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
గురువారం
24 ఏప్రిల్ 2025


# హిందువులంతా ఒక్కటైతేనే భవిష్యత్తు

**బీజేపీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ**



**ప్రజానావ, సిరిసిల్ల:** కశ్మీర్ ఉగ్రదాడిని నిరసిస్తూ, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని సిరిసిల్ల పట్టణ బీజేపీ నేతలు బుధవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉగ్రవాదులు అక్కడున్న వారి ఐడీ కార్డులు తీసుకొని హిందువా.. ముస్లింవా అని అడిగిమరీ చంపారని ఆందోళన వ్యక్తం చేశారు. హిందువులంతా ఒక్కటి పోరాడితేనే భవిష్యత్తు ఉంటుందని, ఈ సంఘటనను దృష్టిలో ఉంచుకొని హిందువులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. అలాగే పాకిస్తానీ ఉగ్రవాదులకు ఆశ్రయమిస్తున్న భారత్‌లోని సెక్యులర్ పార్టీలను రాజకీయంగా అణిచివేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి నవీన్ యాదవ్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అల్లం అన్నపూర్ణ, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ పత్తిపాక సురేశ్, ఉరవకొండ రాజు, జ్ఞాన రాంప్రసాద్, దూడం శివప్రసాద్, దుమాల శ్రీకాంత్, కోడం రవి, మోర రవి, పండగ మాధవి, వైశాలి, హరీశ, బండారి వెంకటేశ్వర్లు, సురేశ్ దూడం, ఇంజాపూర్ మురళి, రాజేందర్, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనతా గ్యారేజ్‌లా తెలంగాణ భవన్

- బాధితులకు అండగా గులాబీ జెండా
- రజతోత్సవ వేడుక ఏర్పాట్లను పరిశీలించిన కేటీఆర్
- కాశ్మీర్ ఉగ్రదాడి మృతులకు నివాళి



**ప్రజానావ, వరంగల్ :** తెలంగాణ భవన్ ఒక జనతా గ్యారేజ్‌లా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బాధితులకు అండగా నిలిచేది గులాబీ జెండా ఒక్కటే అని తెలిపారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27వ తేదీన బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనలో మరణించిన భారతీయులకు సభా ప్రాంగణం వద్ద రెండు నిమిషాల పాటు నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఒక ఉద్యమ సంస్థగా ఏర్పడి.. బోధించు, సమీకరించు, పోరాడు అనే ప్రజాస్వామ్య పద్ధతిలో తెలంగాణను సాధించాలనే నినాదంతో పురుడు పోసుకుంటున్న సంస్థ టీఆర్ఎస్ అని తెలిపారు. హిమాలయాల స్థాయికి తెలంగాణను తీసుకొచ్చి పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను అద్భుతంగా నిర్వహిస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. దేశం మొత్తంలో గుర్తింపు తెచ్చుకున్న పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండా అని చెప్పారు. రాష్ట్రంలో ఏ వర్గ ప్రజలకు కష్టమొచ్చినా తెలంగాణ భవన్‌కు వస్తున్నారని అన్నారు. జనతా గ్యారేజీ మాదిరిగా ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలందరూ గులాబీ జెండాకు జై కొడుతున్నారని చెప్పారు. రజతోత్సవ సభకు వరంగల్ వేదిక కావడం గర్వకారణమని కేటీఆర్ అన్నారు. ఎల్కతుర్తి సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వెయ్యి ఎకరాల్లో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు-చేశామని చెప్పారు. 30-40 వేల వాహనాలు వచ్చినా ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. 10 లక్షల వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్లు-, వెయ్యికి పైగా వైద్య బృందాలు, 20 అంబులెన్స్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇంత చక్కటి ఏర్పాట్లు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు మీద నమ్మకం లేదని కేటీఆర్ అన్నారు. అందుకే సభ కోసం 200 జనరేటర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులందరూ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ చరిత్రలోనే ఎల్కతుర్తి సభ భారీ బహిరంగ సభగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను చూడాలె... ఆయన మాట వినాలని ప్రజలు ఉర్రూతలు ఊగుతున్నారని అన్నారు. బండి ఎనక బండి గట్టి పద్ధతిలో పెద్ద ఎత్తున సూర్యాపేట రైతన్నలు వస్తున్నారని తెలిపారు. సభ కోసం 2వేల మంది వాలంటీ-ర్లు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 27న 12796 గ్రామ పంచాయతీల్లో గులాబీ జెండాలు ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కదం తొక్కిన ఉత్సాహంతో ఛలో వరంగల్ సభకు చేరుకుందామని అన్నారు. కాంగ్రెస్ అరాచక పాలనను వరంగల్ సభలో ఎండగడుదామని అన్నారు. 11 ఏళ్ళుగా బీజేపీ తెలంగాణకు అన్యాయం చేస్తుందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ సందేశాన్ని గులాబీ సైనికులు ప్రతి గ్రామానికి చేర్చాలని సూచించారు.

## అకాల వర్షాలతో రైతులపై దెబ్బ

**భారీగా నష్టపోయిన రైతులు**

**ప్రజానావ, హైదరాబాద్:** ఇటీవలి అకాల వర్షాలు, వడగళ్లు బీభత్సం సృష్టించాయి. ఈవర్షాలు మరో సారి రైతులను నట్టేట ముంచాయి. చేతికొచ్చిన పంటను నేలపాలు చేశాయి. వడగండ్లు, ఈదురుగాలులతో కురిసిన వానలు తీరని నష్టాన్ని మిగిల్చాయి. కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ, సూర్యపేట్ జిల్లాల్లో రైతులు భారీగా నష్టపోయారు. పంట అకాల వర్షాలకు ఆగమవుతుండడంతో లబోదిబోమని మొత్తుకుంటున్నారు రైతులు. ఇక పోతే పలుచోట్ల సకాలంలో నీరు అందక పంటలు ఎండిపోయాయి. ఈ సంవత్సరం అకాల వర్షాలకు తోడు నీటి సమస్య కూడా తోడయ్యింది. అకాల వర్షాలతో పంటలు దెబ్బతినడంతో అధికారులు, నేతు జిల్లాల్లో స్వయంగా పరిశీలించారు. త్వరలోనే పంట నష్టాలన్ని లెక్కకట్టి పరిహారం అందచేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు. అకాల వర్షాలతో ఎన్నడూ లేని విధంగా పూర్తి పంట నష్టపోయిన ప్రాంతాల్లో బిఆర్ఎస్ నేతలు ఆయా ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి పరిస్థితులను పరిశీలించారు. రైతులలో భరోసా నింపారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వం తమను ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు. పలు జిల్లాల్లో వాణిజ్య పంటలు నేలకొరిగాయి.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నిక

**ఓటు హక్కు వినియోగించుకున్న 66మంది**

**25న కౌంటింగ్‌కు ఏర్పాట్లు**





**ప్రజానావ, హైదరాబాద్:** హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 77.56 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. 66 మంది బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం కార్పొరేటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే 22 మంది బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఈ ఎన్నికలో ఓటు వేయగా.. బీఆర్ఎస్ మినహా అన్ని పార్టీల ఎక్స్ అఫీషియో, కార్పొరేటర్లు ఓటింగ్‌లో పాల్గొన్నారు. బుధవారం ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమవగా.. సాయంత్రం 4 గంటలకు ముగిసింది. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం ఓటర్ల సంఖ్య 112 మంది ఉన్నారు. వీరిలో 31 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు ఓటు-వేసేందుకు భవన నిర్వహణ విభాగం గదిలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు- చేయగా.. 81 మంది కార్పొరేటర్ల కోసం లైబ్రరీ హాల్‌లో ఓటు- వేసేందుకు ఏర్పాట్లు-చేశారు. ఈ నెల 25న జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కౌంటింగ్ జరుగనుంది. గత 22 ఏళ్ళుగా హైదరాబాద్ లోకల్ బాడీ ఎన్నికలు ఏకగ్రీవం అవుతూ వస్తోంది. అయితే 22ఏళ్ల తర్వాత తొలిసారిగా హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల్లో బీజేపీ, ఎంఐఎం పార్టీలు పోటీ-చేస్తున్నారు. ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హాసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు బరిలోకి దిగారు. ఎన్నిక నేపథ్యంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. దాదాపు 200 మీటర్ల నుంచే రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. జీహెచ్ఎంసీ కార్యాలయం చుట్టూ బారికేడ్లను ఏర్పాట్లు- చేశారు. దాదాపు 500 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు- చేశారు. దాదాపు 22 సంవత్సరాల తరువాత జరుగుతున్న ఈ ఎన్నికకు కోసం ఎన్నికల అధికారులు కూడా కట్టు-దిట్టమైన ఏర్పాట్లు- చేశారు. ఈరోజు జీహెచ్ఎంసీ కార్యాలయానికి సెలవు ప్రకటించారు. ఈనెల 25న ఉదయం 10 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభంకానుంది.



# కాశ్మీర్ వివాదాన్ని అంతర్జాతీయం చేసే కుట్ర

**వాన్స్ పర్యటనలో ఉండగా ఉగ్రదాడి**

**క్లింటన్ పర్యటన సమయంలోనూ ఇదే తరహా ఘటన**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23:** జమ్మూ కాశ్మీర్ వివాదాన్ని అంతర్జాతీయ స్థాయిలో తెలియజేసేందుకే విదేశీ అతిథుల భారత పర్యటనలో ఉండగానే ఉగ్రవాదులు దాడులు చేస్తున్నారనే అనుమానాలు బలపడుతున్నాయి. అయితే, ప్రధాని మోడీ విదేశీ పర్యటనలో ఉండటం.. అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ భారత్‌లో పర్యటన కొనసాగుతున్న సమయంలో పహల్గాం దాడి జరగడం గమనార్హం. అయితే, ఇలాంటి ఘటన సుమారు పాతికేళ్ల క్రితం జరిగింది. అంటే, 20 మార్చి 2000వ సంవత్సరంలో అనంత్‌నాగ్ జిల్లాలో ఛత్తీసింగ్‌పొరలో ఉగ్రవాదులు సుమారు 36 మందిని చంపేశారు. నాడు సిక్కు కమ్యూనిటీలోని వారే ఉగ్రవాదులకు టార్గెట్ అయ్యారు. వాస్తవానికి అదే సమయంలో అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ న్యూ ఢిల్లీ పర్యటనలో ఉండగా.. అప్పుడు జమ్మూకశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయం చేయాలనే లక్ష్యంతోనే పాకిస్థాన్ ఈ దాడికి పాల్పడినట్లు- అందరు భావించారు. కాగా, నాడు ఉగ్రమూకలు భారీ తుపాకులు, రెండు సైనిక వాహనాల్లో ఛత్తీసింగ్‌పొర గ్రామంలోకి చొరబడి.. ఇంటింటికీ తిరిగి తమను సైనిక సిబ్బందిగా చెప్పుకొని.. తనిఖీల నిమిత్తం పురుషులు అందరు బయటకు రావాలని ఆదేశాలు జారీ చేశారు.. ఆ తర్వాత వారందరినీ గురుద్వారా దగ్గర ఉంచి కాల్చి చంపేశారు. దీంతో భారత సైన్యమే ఆ పని చేసిందన్నట్లు- అక్కడిని వారిని ఈ ఉగ్రవాదులు నమ్మించేలా నినాదాలు కూడా చేశారు. కానీ, చివరికి దర్యాప్తు సంస్థలు పాక్ ఉగ్రవాదుల హస్తం ఉన్నట్లు తేల్చాయి. కాగా, ఇప్పుడు.. పహల్గాంలో ఉగ్ర దాడికి.. గతంలో జరిగిన ఛత్తీసింగ్‌పొర నరమేధానికి చాలా దగ్గరి సంబంధాలు ఉన్నట్లు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం భారత్‌లో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కుటు-ంబంతో కలిసి పర్యటిస్తున్నారు. మరోవైపు భారత ప్రధాని మోడీ సౌదీ అరేబియా పర్యటనకు వెళ్లారు. ఇదే సరైన సమయంగా భావించిన ఉగ్రవాదులు ఇండియన్ ఆర్మీ దుస్తుల్లో వెళ్లి పహల్గామ్‌కు వచ్చిన పర్యటకుల మతంతో పాటు ఐడీలను పరిశీలించి మరీ దాడి చేశారు. హిందువులనే టార్గెట్ గా చేసుకుని చంపేయడం గమనార్హం.

# కాశ్మీర్ నరమేధంపై క్రికెటర్ల దిగ్భ్రాంతి

**ఉగ్రమూకలు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిక**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23:** పహల్గాం ఉగ్రదాడిని భారత క్రికెటర్లు తీవ్రంగా ఖండించారు. ఇలాంటి సమయంలోనే ఐక్యంగా కలిసి ఉండాలని.. బాధ్యులు తప్పకుండా భారీ మూల్యం చెల్లించుకుంటారని సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెట్టారు. కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. మధ్యాహ్నం 3 గంటల సమయంలో సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు పర్యటకులను చుట్టుముట్టి.. అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 28 మంది ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ ఘటన గురించి తెలియగానే దిగ్భ్రాంతికి గురయ్యా. పర్యటకులపై దాడి అత్యంత దారుణం. బాధిత కుటు-ంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా. ఇలాంటప్పుడే మనమంతా ఐక్యంగా ఉండి, మానవత్వం ప్రదర్శించాలని యువరాజ్ సింగ్ అన్నాడు. ప్రతిసారీ అమాయకులే జీవితాలను కోల్పోతున్నారు. కశ్మీర్‌లో చోటుచేసుకున్న ఘటన హృదయవిదారకంగా ఉంది. కొన్ని రోజుల కిందటే అక్కడ ఉన్నా. ఈ బాధ మరింత ఎక్కువగా ఉందని ఇర్ఫాన్ పఠాన్ ఆవేదన వ్యక్తం చేశాడు. పహల్గాం దాడి ఘటన తీవ్రంగా బాధించింది. అమాయకమైన పర్యటకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. బాధిత కుటుంబాలకు అండగా నిలుద్దాం. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిద్దాం అని వీరేంద్ర సెహ్వాగ్ సంతాపం తెలిపాడు. ఉగ్రదాడి వార్త వినగానే నా హృదయం విరిగిపోయింది. బాధిత కుటుంబసభ్యుల గురించే నా ఆలోచన. శాంతి చేకూరాలని ఆశిస్తున్నా. దేశంలో హింసకు తావులేదని కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్ పేర్కొన్నారు. బాధిత కుటుంబాల కోసం మనమంతా అండగా నిలుద్దాం. ఎవరైతే ఈ దురాఘాతానికి బాధ్యులో వారు తప్పకుండా మూల్యం చెల్లించుకుంటారు. తప్పకుండా భారత్ స్ట్రయిక్ అవుతుందని గౌతమ్ గంభీర్ అన్నాడు.

# బాధిత కుటుంబాలకు ఓదార్పు

## సంపాదకీయం



# నాటి పాలకుల పాపమే నేటి కాశ్మీర్ హింస!

దేశ విభజన తెచ్చి పెట్టిన చిచ్చు ఇంకా రావణ కాష్టంలా కాలుతూనే ఉంది. మత ప్రాతిపదికన దేశాన్ని ముక్కలు చేసిన కాంగ్రెస్ పెద్దలు ఇప్పుడు సమాధానం చెప్పడం లేదు. ఆనాడు దేశాన్ని విభజించకుండా మహాత్ముడు కూడా అడ్డుకోలేక పోయాడు. కేవలం నెహ్రూకు ప్రధాని పదవి కావాలన్న పట్టుదలతో దేశం ముక్కలైనా ఫర్వాలేదన్న రీతిలో ఆనాడు వ్యవహరించారు. దాని ఫలితాలను నేటికీ అనుభవిస్తున్నారు. సరిగ్గా దేశ విభజన జరగక పోడం, కాశ్మీర్ విషయంలో నాన్చివేత ధోరణి, 370 అధికరణ, యుద్ధాల్లో ఓడిన పాక్‌ను దయతలచి వదిలి పెట్టడం లాంటివన్నీ ఇవాళ మనకు గుదిబండగా మారాయి. ఆనాడే పటిష్టమైన విధానాలు అవలంబించి, ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకుని, పక్కాగా విభజన ఒప్పందాలు చేసుకుని ఉంటే ఇవాళ పాక్ తీవ్రవాదం నుంచి ముప్పును ఎదుర్కొని ఉండేవారం కాదు. ఆనాటి పాలకులు దూరదృష్టి లోపం కారణంగా దేశం ఇవాళ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది.ఇకపోతే కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దయితే స్వాగతించాల్సిన కాంగ్రెస్ ఇతర పార్టీలు, ఎంఐఎం వంటి మతఛాందస పార్టీలు సంకుచిత రాజకీయాలు ప్రదర్శించాయి. ఇప్పటికీ ప్రదర్శిస్తున్నాయి. లక్షలాది మంది కాశ్మీరీ పండిట్లను ఊచకోత కోసినా, మతమార్పిళ్లు చేసినా పట్టించుకోని కాంగ్రెస్ తదితర పార్టీలు ఆర్టికల్ 370 గురించి చేసిన ప్రకటనలు ఉగ్రవాదులకు ఊతం ఇస్తున్నాయి. ఈ విషయంలో ఉగ్రవాదులకు అండ దక్కుతుందంటే అది మన పార్టీలు అవలంబిస్తున్న రాజకీయ వైఖరి అని చెప్పక తప్పదు. తాజాగా కాశ్మీర్‌లో నరమేధం అన్నది కేవలం... ఉగ్రదాడిగా చూడరాదు. పనిగట్టుకుని హిందువులే లక్ష్యంగా చేసిన దాడి. ఇది ముస్లిం ఉగ్రవాదుల పనే అయినా...ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లిం సమాజం దీనిని ఖండించాలి. ఇలాంటి మతఛాందసాన్ని ఒప్పుకోబోమని ఉగ్రవాదులకు సందేశం ఇవ్వాలి. అలా చేయకుంటే వారి నిజాయితీ లేనివారుగా గుర్తించాలి. ముందుగా మనదేశంలో ఉన్న ముస్లిం పార్టీలు, ఎంఐఎం లాంటి పార్టీలు ఇందుకు బహిరంగా ప్రకటనలు చేసి ఉగ్రవాదుల దుశ్చర్యలను నిలదీయాలి. నిరసించాలి. పాలకపక్షంగా ఉన్న ఫరూక్ అబ్దుల్లా పార్టీ, మెహబూబా ముఫ్తీ పార్టీలు కూడా అసవరమైన నిరసన ప్రదర్శనలు చేయాలి. పాక్ తీరును ఎండగట్టాలి. కానీ పాక్ పాటపాడే వీరు అలా చేస్తారని అనుకోవడం భ్రమే అవుతుంది. కశ్మీర్ భూమిపై మరోసారి భారతీయుల ముఖ్యంగా హిందువలను లక్ష్యంగా చేసుకుని చేసిన దాడిని ఏ మాత్రం క్షమించరాని నేరంగా చూడాలి. కాశ్మీర్‌లోనే కాదు..దేశంలో ఉగ్రవాదుల చర్యలను ఉపేక్షించరాదు. శాంతి వచనాలు పలకుతూ పోతే వారికి బుద్ధి రాదు. సెలవుల్లో ఆహ్లాదంగా గడుపుదామని పహల్గామ్ సందర్శించ డానికి వెళ్లిన పర్యాటకులు లక్ష్యంగా ముష్కర మూక జరిపిన దాడిని ఒక్క ఖండనతో వదిలిపెట్టరాదు. కొత్తగా పెళ్లయిన జంటలు ఆనందంగా కాలక్షేపం చేద్దామని వెళితే భర్త కాటికి చేరగా భార్య గూడు చెదరి కన్నీరు మున్నీరయ్యింది. ఇప్పటివరకు కాశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన అతిపెద్ద ఉగ్రవాద దాడిగా దీనిని పరిగణిస్తున్నారు. ఇందులో 28 మంది మరణించిన తీరు ఉగ్రవాదుల రాక్షస కాండకు నిదర్శనంగా చూడాలి. కాందహార్ విమానం హైజాక్ చేసినప్పుడు కూడా ఇలాగే ఉగ్రమూకలు ఎందరినో పొట్టన పెట్టుకున్నారు. పాకిస్థాన్ కేంద్రంగా ఉగ్ర కార్యకలాపాలు సాగిస్తున్న 'లష్కరే తయ్యిబా' అనుబంధ విభాగం 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్' ఈ దాడికి తెగబడినట్లు ప్రకటించుకుంది. సైనికుల దుస్తుల్లో వచ్చిన అయిదుగురు ముష్కరులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని స్పష్టమయ్యింది. కాల్పుల అనంతరం సమీప అడవుల్లోకి పారిపోవడంతో భద్రతా సిబ్బంది వారికోసం గాలిస్తున్నారు. అయితే.. ఇప్పుడు ఈ దాడి వెనక పాకిస్థాన్ హస్తం ఉందన్నదానికి అనుమానాలు అక్కర్లేదు. మనదేశంలో ఏ దాడి జరిగినా దాని మూలాలు అక్కడే ఉంటున్నాయి. ఇటీవల దాయాది దేశంపాక్ ఆర్మీచీఫ్ అసిమ్ మునీర్ మళ్లీ కశ్మీర్ అంశాన్ని లేవనెత్తారు. అది తమ జీవనాడి అని, దానిని మర్చిపోలేమని వ్యాఖ్యానించారు. విదేశాల్లో నివసిస్తోన్న పాకిస్థానీయులంతా దేశ రాయబారులు. మీరు ఉన్నతమైన భావజాలం, సంస్కృతికి చెందినవారనే విషయాన్ని మర్చిపోకూడదు. మీరు మీ పిల్లలకు పాక్ స్టోరీ చెప్పాలి. హిందువులతో పోలిస్తే మనం భిన్నమని మన పూర్వీకులు భావించారు. మన సంస్కృతి, ఆచార సంప్రదాయాలు, ఆశయాలు భిన్నం. అదే రెండు దేశాల సిద్ధాంతానికి పునాది వేసింది. ఈ దేశం ఏర్పాటు– కోసం మన పూర్వీకులు ఎంతో పోరాడారు. ఈ స్టోరీని తర్వాత తరాలకు చెప్పడం మర్చిపోవద్దు. అప్పుడే వారికి పాకిస్థాన్‌తో ఉన్న బంధం దృఢంగా ఉంటుందంటూ చేసిన వ్యాఖ్యలు ఏ రకంగా ఉగ్రవాదాన్ని ప్రేరేపించేదిగా ఉంది. నిజానికి భారత్‌లో వీరంతా ఎక్కడి వారు...ఎందుకు హిందువులతో పోరాడారు అన్న చరిత్ర కూడా చెప్పివుంటే బాగుండేది. ఓ రకంగా భారత్‌లో ఉగ్రదాడికి ఆర్మీ చీఫ్ మునీర్ వ్యాఖ్యలు ఊపిరి పోశాయని చెప్పాలి. అలాగే కశ్మీర్ గురించి మాట్లాడుతూ.. ఈ విషయంలో మా వైఖరి స్పష్టం. కశ్మీర్ సోదరులను మేం అలా వదిలేయం అంటూ బీరాలు పలికారు. నిజానికి కాశ్మీర్ చరిత్ర,భారతదేశ చరిత్ర తెలియని మూర్ఖుడుగా అతడిని గుర్తించాలి. మొత్తంగా పాక్ ఆర్మీ చీఫ్ వ్యాఖ్యలు చేసిన వారంలోపే దాడి జరిగిందన్నది గుర్తించాలి. దీంతో పాకిస్థాన్ సైన్యం, పాక్ ప్రభుత్వంపై కూడా అనుమానాలు బలపడుతున్నాయి. ఈ దాడికి పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాదులను నిందిస్తూ భారతదేశం వైపు నుంచి ఇప్పటివరకు ఎటువంటి అధికారిక వ్యాఖ్య వెలువడ నప్పటికీ.. పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ ముందుగానే స్పందించడంపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటి వరకు భారత ప్రభుత్వం లేదా భారత సైన్యం ఈ దాడిపై ఎలాంటి ప్రకటన చేయలేదు. కానీ.. ఈ ఉగ్రదాడితో పాకిస్థాన్ కు ఎటువంటి సంబంధం లేదు. ఇదంతా ఆదేశంలో పుట్టిందే. భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆ దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఉద్యమాలు, విప్లవాలు జరుగుతున్నాయి. ఒకటి కాదు, రెండు కాదు.. డజన్ల కొద్దీ ఉద్యమాలు జరుగుతున్నాయి. నాగాలాండ్ నుంచి కాశ్మీర్ వరకు, దక్షిణాన ఛత్తీస్‌గఢ్, మణిపూర్ లాంటి ప్రదేశాలన్నింటిలోనూ భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ వరుస ఘటనలు చూస్తుంటే పాకిస్థాన్‌పైనే అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తంగా ఈ నరమేధంతో మనం మరింత అప్రమత్తం కావాలి. ఉగ్రవాదుల ఏరివేతలో మరితం కఠినంగా ఉండాలి. బుజ్జగింపు రాజకీయాలు చేసే పార్టీలను ప్రజలు నిలదీయాలి. కాశ్మీర్ 370 ఆర్టికల్ గురించి మాట్లాడే కాంగ్రెస్, ఎంఐఎం, అబ్దుల్లా పార్టీలను ఎండగట్టాలి. ప్రజలు ఒక్కటిగా నిలబడి బాధిత కుటుంబాలకు భరోసా ఇవ్వాలి.

### అండగా ఉంటామన్న అమిత్ షా



**శ్రీనగర్, ఏప్రిల్ 23:** పహల్గామ్ బాధిత కుటుంబాలతో శ్రీనగర్‌లో కేంద్ర మంత్రి అమిత్ షా భేటీ అయ్యారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అంతకముందు పహల్గామ్ మృతుల భౌతికకాయాలకు అమిత్ షా నివాళులర్పించారు. అమిత్ షా.. పహల్గామ్ సంఘటనాస్థలిలో పర్యటించారు. అమిత్ షా వెంట జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఉన్నారు. ఇక భద్రతా దళాలు ఆ ప్రాంతాలను తమ స్వాధీనంలోకి తీసుకున్నారు.



అంతేకాకుండా ఉగ్రవాదుల కోసం జల్లెడ పడుతున్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో దాదాపు 8–10 మంది ఉగ్రవాదులు పాల్గొన్నట్లుగా గుర్తించారు. వీరిలో 5–7 మంది ఉగ్రవాదులు పాకిస్తాన్‌కు చెందినవారని అనుమానిస్తున్నట్లు సమాచారం. దాడి చేసింది తామేనని ది రెసిస్టెన్స్ ఫ్రంట్(టీఆర్ఎఫ్) ప్రకటించింది. ఈ ఉగ్రవాదులంతా కేవలం పురుషులను మాత్రమే టార్గెట్ చేసుకున్నారు. మహిళలు, పిల్లల్ని ఏమి చేయలేదు. వారి జోలికి కూడా రాలేదు. ఒకవేళ అడ్డొచ్చినా.. ఏమీ చేయలేదు. ఇక ముస్లిమా? కాదా? అని వివరాలు అడిగి తెలుసుకున్నాకే కాల్చారు. ఐడీ కార్డులో పేరు చూసి మరీ కాల్చేశారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. పర్యాటక కేంద్రమైన పహల్గామ్‌లో మంగళవారం మధ్యాహ్నం జరిగిన కాల్పుల్లో ఇద్దరు విదేశీయులు సహా 28 మంది మరణించారు. యూఏఈ, నేపాల్‌కు చెందిన ఇద్దరు విదేశీయులు ఉన్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఇక ఈ ఉగ్ర దాడిని ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి. భారత్‌కు అండగా ఉంటామని అమెరికా, రష్యా, ఇజ్రాయెల్ ప్రకటించాయి. ఇక సౌదీ అరేబియా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ.. ఉగ్ర దాడి వార్త తెలుసుకున్న వెంటనే హుటాహుటినా భారత్‌కు బయల్దేరి వచ్చేశారు. బుధవారం అత్యవసర కేబినెట్ సమావేశానికి పిలుపునిచ్చారు. భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు.

#### హెల్ప్ లైన్ నెంబర్లు..

**ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్ శ్రీనగర్:** 0194–2457543, 0194–2483651బీ 7006058623బీ

**24X7 టూరిస్ట్ హెల్ప్ డెస్క్:** పోలీస్ కంట్రోల్ రూమ్,

**అనంత్ నాగ్:** 9596777669, 01932–225870,

**వాట్సప్ నెంబర్:** 9419051940బీ

**జమ్మూ కశ్మీర్ టూరిస్ట్ డిపార్ట్‌మెంట్:** 8899931010, 8899941010, 9906663868, 9906906115.

# కాశ్మీర్ నరమేధంపై సుప్రీం ఆగ్రహం

### ఉగ్రవాదుల పిరికి చర్యగా పేర్కొన్న ధర్మాసనం

### మృతుల కుటుంబాలకు ఘనంగా నివాళి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23:** పహల్గాం ఉగ్రదాడిని సుప్రీంకోర్టు తీవ్రంగా ఖండించింది. పర్యాటకులపై జరిగిన దాడిని 'ఉగ్రవాదుల పిరికి చర్య'గా పేర్కొంది. దాడిలో క్రూరంగా, అకాలంగా హత్యకు గురైన వారికి కోర్టు నివాళులర్పించింది. కుటుంబసభ్యులకు సానుభూతి ప్రకటించింది. ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ బుధవారం ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది. బాధితులకు, వారి కుటుంబాలకు సంఘీభావం తెలిపేందుకు కోర్టు కాంప్లెక్స్‌లో జడ్జీలు, న్యాయవాదులు, సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ బుద్ధిహీనమైన హింసాత్మక చర్య అందరి మనస్సాక్షిని కదలించింది. ఉగ్రవాదపు క్రూరత్వం, అమానవీయతకు గుర్తుగా మిగిలిందని తీర్మానంలో పేర్కొంది. 'మృతిచెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం. బాధితులు, కుటుంబాలకు దేశం అండగా నిలుస్తుంది. భారతదేశానికి మకుటాయ మానంగా నిలిచే కాశ్మీర్‌లోని సహజ సౌందర్యాన్ని ఆస్వాదిస్తున్న పర్యాటకులపై జరిగిన ఈ దాడి నిస్సందేహంగా మానవత్వ విలువలకు, జీవిత పవిత్రతకు అవమానకరం. దాడిని కోర్టు తీవ్రంగా ఖండిస్తుందని తీర్మానంలో పేర్కొంది. ఉగ్రదాడులకు గురయ్యే కొండ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలను సందర్శించే పర్యాటకుల భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని, జమ్ముకాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతాన్నిఆదేశించాలని కోరుతూ న్యాయవాది విశాల్ తివారీ సుప్రీంకోర్టులో పిల్‌ను దాఖలు చేశారు.

# ఉగ్రవాదులను ఊరికే వదలం

### తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.. • ఘాటుగా హెచ్చరించిన రాజ్‌నాథ్ సింగ్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 :** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడి ఘటనకు బదులు తీర్చుకుంటామని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్‌పై కుట్ర పన్నుతున్న వారిని ఊరికే వదలబోమన్నారు. దాడికి భారత్ గట్టిబదులిస్తుందని ఉగ్రవాదులను హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడి పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఉగ్రదాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనేది భారత్ విధానమని.. ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని పేర్కొన్నారు. తమ కుటుంబసభ్యులను కోల్పోయిన బాధిత కుటు–ంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. దాడికి పాల్పడిన వారిని..కుట్ర పన్నిన వారిని బయటకు లాగి, తగిన బుద్ధి చెబుతామని అన్నారు. పహల్గాం ఘటనకు సంబంధించిన విషయాలు, శ్రీనగర్‌లో భద్రతా చర్యలు వంటి వాటి గురించి ఆయన ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ త్రిపాఠితో చర్చలు జరిపిన అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరగనున్న భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ–సమావేశంలోనూ ఆయన పాల్గొననున్నారు. కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. మధ్యాహ్నం 3 గంటల సమయంలో సైనిక దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు పర్యటకులను చుట్టు–ముట్టి.. అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 28 మంది ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ ఘటన అనంతరం అడవుల్లోకి పారిపోయిన ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు ముమ్మర గాలింపుచర్యలు చేపట్టాయి.

## కాశ్మీర్ దాడి ఇంటిలిజెన్స్ వైఫల్యం: ఓవైసీ



**ప్రజానావ, హైదరాబాద్:** జమ్మూకాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిని ఎఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ ఖండించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ఇంటెలిజెన్స్ వైఫల్యం వల్లే ఈ దాడి జరిగింది. ఈ దాడికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఈ దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి' ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పహల్గామ్‌లో నిన్న జరిగిన ఉగ్రదాడిలో అమాయక ప్రజలు చనిపోయారు. వారిని విచక్షణారహితంగా చంపారు. చంపేముందు ఉగ్రవాదులు వారి మతం గురించి అడిగారు. ఈ దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. ప్రభుత్వం ఉగ్రవాదులను శిక్షిస్తుందని ఆశిస్తున్నాము. ఉగ్రవాదుల చేతిలో మరణించిన వారి కుటు–ంబాలకు మేము అండగా నిలుస్తాము. గాయపడిన వారు వీలైనంత త్వరగా కోలుకోవాలని కోరుకుటు–న్నాము అని ఒవైసీ అన్నారు.

# కాశ్మీర్ నుంచి పర్యాటకుల తిరుగు ప్రయాణం

### శ్రీనగర్ నుంచి ప్రత్యేకంగా విమనాల ఏర్పాటు

### 6 గంటల వ్యవధిలోనే 3,300 మంది వెనక్కి

### కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి



**శ్రీనగర్, ఏప్రిల్ 23 :** ప్రశాంతత చోటుచేసుకున్న కాశ్మీర్‌లో మరోమారు పర్యాటకులు వీడుతున్నారు. ఎంతో ఆనందంగా గడుపుదామని వచ్చిన యాత్రికులు ఇక్కడి నుంచి స్వస్థాలకు బయలుదేరరు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన భీకర ఉగ్రదాడి భయభ్రాంతులకు గురిచేసింది. ఈ ఘటన తో వణికిపోయిన పర్యాటకులు వీలైనంత త్వరగా ఆ ప్రాంతాన్ని వీడుతున్నారు. ఇప్పటికే వేల సంఖ్యలో ప్రజలు సొంత ప్రాంతాలకు తిరుగు ప్రయాణమయ్యారు. కేవలం 6 గంటల వ్యవధిలోనే 3,300 మంది శ్రీనగర్‌ను వీడినట్లు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఉగ్రదాడి నేపథ్యంలో శ్రీనగర్ నుంచి పర్యటకుల సురక్షిత ప్రయాణం కోసం అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. విమానాశ్రయంలో రద్దీ దృష్ట్యా ప్రత్యేక సదుపాయాలు కల్పించాం. ఆహారం, నీరు అందించాం. బుధవారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీనగర్ ఎయిర్‌పోర్టు నుంచి 20 విమానాలు వెళ్లాయి. 3,337 మంది పర్యటకులు ఈ ప్రాంతాన్ని వీడారని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ప్రయాణికుల సౌకర్యం కోసం అదనపు విమానాలు అందుబాటులో ఉంచాం. టికెట్ ధరలు పెంచొద్దని విమానయాన సంస్థలను ఆదేశించాం. ఇప్పటికే అన్ని ఎయిర్‌లైన్లు టికెట్ క్యాన్సిలేషన్, రీషెడ్యూల్ ఛార్జీలను రద్దు చేశాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో మనమంతా పర్యటకులకు అండగా నిలవాలని కేంద్రమంత్రి తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మరోవైపు తాజా పరిణామాలపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి స్పందించారు. కశ్మీర్ లోయ నుంచి అతిథులు వీడుతుంటే నా హృదయం ద్రవిస్తోందని అన్నారు. అయితే వారు ఎందుకు వెళ్లిపోవా ల ఓనుకుంటున్నారనేది నేను అర్థం చేసుకోగలను. పర్యాటకుల తిరుగు ప్రయాణం కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. కేంద్రం కల్పించిన అదనపు విమానాలతో పాటు రోడ్డు మార్గంలోనూ ప్రయాణ సౌకర్యాలు కల్పించాం అని సీఎం వెల్లడించారు. మృతుల కుటుంబాలకు జమ్మూకశ్మీర్ ప్రభుత్వం రూ.10లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించింది. జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా మాట్లాడుతూ.. పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన దాడి పిరికిపంద చర్యగా ఆయన అభివర్ణించారు. ఈ ఉగ్రవాద దాడిని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. అత్యంత దారుణమైన ఈ దాడి వెనుక ఉన్న వారిని వదిలిపెట్టబోమని ప్రజలకు హామీ ఇస్తున్నాని స్పష్టం చేశారు. డీజీపీతోపాటు– భద్రతా అధికారులతో ఈ అంశంపై మాట్లాడానన్నారు. ఆర్మీ, జమ్మూ కాశ్మీర్ పోలీసు బృందాలు ఆ ప్రాంతంలో తనిఖీలు నిర్వహిస్తున్నాయని వివరించారు. తన మరో ఎక్స్ ఖాతా ద్వారా లెఫ్టినెంట్ జనరల్‌ఎల్జీ సిన్హా మాట్లాడుతూ.. ఉగ్రవాదులను తటస్థీకరించడానికి ఉగ్రవాద నిరోధక ఆపరేషన్ ప్రారంభించామన్నారు. యావత్ దేశమంతా కోపంగా ఉందని చెప్పారు. తమ దళాలు రక్తం కారుస్తున్నాయని చెప్పారు. పహల్గామ్ దాడికి పాల్పడిన వారు.. భారీ మూల్యం చెల్లించు కుంటారని తాను దేశానికి హామీ ఇస్తున్నానని పేర్కొన్నారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
గురువారం
24 ఏప్రిల్ 2025


# గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

- వైద్యులు, ఆశాలు, సమన్వయంతో సేవలందించాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- వైద్యారోగ్యశాఖ సేవలపై సమీక్ష



**ప్రజానావ, సిరిసిల్ల:** గర్భిణులపై వైద్యులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, నిరంతరం వారి ఆరోగ్య పరిస్థితిపై పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. మాతా శిశు మరణాలు, టీబీ కేసులు, కుష్ఠ తదితర అంశాలపై వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాలు సముదాయంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించగా, కలెక్టర్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా గత నెలలో జిల్లాలో డెలివరీ ఎన్ని చేశారో ఆరా తీశారు. మొత్తం దాదాపు 666 డెలివరీలు చేశామని జిల్లా వైద్యాధికారి రజిత కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువుల మరణాలు జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డాక్టర్లు, ఆశా కార్యకర్తలు నిత్యం గర్భిణులతో మాట్లాడాలని వారి కుటుంబ ఆరోగ్య చరిత్ర ఇతర వివరాలు అందుబాటులో ఉండాలని సూచించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు ఫోన్లు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానల్లోనే ఎక్కువ ప్రసవాలు అయ్యేలా వైద్యులు శ్రద్ధ పెట్టాలని, గర్భిణులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని ఆయా ఆసుపత్రుల్లో గైనకాలజిస్టులు అవసరం ఉంటే వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసే ఆసుపత్రులపై ప్రత్యేక నిగా పెట్టాలని, వైద్యానికి శాఖ నిబంధన మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. భ్రూణ హత్యలు ఎక్కడా జరగకూడదని పేర్కొన్నారు. అన్ని హాస్పిటట్ పనివేళల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి ఉత్తమ సేవలందించాలని సూచించారు. జిల్లాలో టీబీ కేసులో గుర్తించేందుకు పరీక్షలు నిరంతరం చేయాలని పాజిటివ్ వచ్చిన వారికి తగిన మందులు అందిస్తూ ఆత్మస్థైర్యం కల్పించాలని పేర్కొన్నారు.

### కంటి పరీక్షలు ఎక్కడి వరకు చేశారు?

ఆర్‌బీఎస్‌కేలో భాగంగా విద్యార్థులకు కంటి పరీక్షలు ఎక్కడి వరకు చేశారు ప్రోగ్రాం అధికారిని ఆరా తీశారు లక్ష్యం మేరకు కంటి పరీక్షలు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉత్తమ సేవలందిస్తూ నిత్యం నిర్ధారణ పరీక్షలు చేస్తున్న వైద్యులు సిబ్బందిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు వీర స్ఫూర్తితో మిగతా వైద్యులు సిబ్బంది సేవలందించాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లాలోని అన్ని పీహెచ్సీలు దయాకర్ణలో కావాల్సిన సామాగ్రి వైద్య సిబ్బంది తదితర అంశాలపై ఆరా తీశారు వాటికి సంబంధించిన అన్ని పరికరాలు కొనుగోలు చేయాలని కావాల్సిన సిబ్బందిని త్వరితగతిని నియమించాలని డిఎంహెచ్వో కామా అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్యాధికారి రజిత జిల్లా ప్రభుత్వ దారుణ సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణ వేములవాడ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ పెంచలయ్య ప్రోగ్రాం ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి నీరజను బుధవారం కోర్టు ప్రాంగణంలో ఎస్పీ మహేశ్ బీ గీతే మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేశారు. ఈ సందర్భంగా ఇరువురు పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలతో పాటు ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించి నేరస్థులకు శిక్షలు పడే దిశగా కృషిచేయాలని చర్చించుకున్నారు.
- ప్రజానావ, సిరిసిల్ల



## ప్రతిభ చూపిన విదార్థులకు కలెక్టర్ అభినందన

**ప్రజానావ, సిరిసిల్ల:** ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ చూపిన పలువురు విద్యార్థులను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అభినందించారు. ఇంటర్మీడియట్ ఫలితాలు మంగళవారం విడుదలకాగా, వేములవాడ లోని మైనార్టీ సంక్షేమ గురుకుల విద్యాలయానికి చెందిన హేమంత్ ఎంఎల్‌టీ మొదటి సంవత్సరంలో 500 మార్కులకు 496 సాధించి రాష్ట్ర మొదటి ర్యాంక్, ఎల్ఎండీటీ మొదటి సంవత్సరంలో ఆదిల్ షరీఫ్ 500 మార్కులకు 483 సాధించి రాష్ట్ర రెండో ర్యాంకు సాధించారు. రెండో సంవత్సరంలో ఎల్ఎండీటీలో ఎండీ షారుక్ 1000కి 969, ఎంఎల్‌టీలో పీ. సంజయ్ 1000కి 962తో రాష్ట్ర ర్యాంకులు సాధించారు. వీరితో పాటు రెండో సంవత్సరంలో 31మందికి 16 మంది విద్యార్థులు 900 పైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి భారతితో కలిసి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను బుధవారం కలవగా వారిని అభినందించారు. వారు తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులను రాష్ట్ర ర్యాంకర్లుగా తీర్చిదిద్దిన గురుకులం (టీజీఎంఆర్ఎస్ జేసీ) ప్రిన్సిపాల్ పీ. లక్ష్మీనారాయణ, లెక్చరర్లు, సహోపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు.

## భూ భారతిపై రైతులకు అవగాహన కల్పించాలి

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- హన్మాజీపేటలో అవగాహన సదస్సు
- పాల్గొన్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ప్రజానావ, వేములవాడ రూరల్:** భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. భూ భారతి చట్టంపై అవగాహన సదస్సును వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేటలో బుధవారం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సరైన ప్రణాళికతో భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. భూ సమస్యలతో బాధపడే వారంతా చట్టాన్ని సద్వినియం చేసుకొని హక్కులు పొందాలని పిలుపునిచ్చారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందజేస్తారని వివరించారు. గ్రామ రెవిన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో రూ.20వేల కోట్లకుపైగా రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయడం జరిగిందని వివరించారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 కి సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం లాంటి సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజా ప్రతినిధులు పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. హన్మాజీపేట్ పేట బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. హన్మాజీపేట్ పేట బ్రిడ్జి నిర్మాణ సమయంలో ఇబ్బందులు ఎదురైతే తాను, కలెక్టర్ వచ్చి సమస్య పరిష్కారం చేయడం జరిగిందని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు అందించిన సన్నపు వడ్లకు బోనస్ చెల్లించడం జరుగుతుంది. తద్వారా రైతులకు ఒక భరోసా కలుగుతుందని విప్ వివరించారు. మన ప్రాంతాన్ని రాజకీయాలకతీతంగా అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని స్పష్టం చేశారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు – భూ భారతి రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకు వచ్చిందని తెలిపారు. రెండు చట్టాల మధ్య తేడాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రొండి రాజు, వేములవాడ అర్బన్, రూరల్ తహసీల్దార్లు విజయ్ ప్రకాశ్ రావు, అబూ బాకర్, వ్యవసాయ అధికారి సాయికిరణ్తో పాటు పెద్దసంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## కట్నం కోసం వేధించిన వ్యక్తికి జైలు, జరిమానా

**ప్రజానావ, సిరిసిల్ల:** అదనపు కట్నం కోసం భార్యను వేధించిన కేసులో ఓ వ్యక్తికి ఏడాది జైలు శిక్షతో పాటు రూ.2వేల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమశ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ బుధవారం తీర్పు వెల్లడించినట్లు సిరిసిల్ల పట్టణ సీఐ కృష్ణ తెలిపారు. ఈ మేరకు వివరాలను వెల్లడించారు. సిరిసిల్ల పట్టణం సిద్దులవాడకు చెందిన కర్ణబత్తుల పద్మావతికి 31ఏళ్ల క్రితం కర్ణబత్తుల ప్రేమ్ సాగర్ రావుతో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. ఇందులో ఓ కూతురు వివాహం జరిగింది. ప్రేమ్ సాగర్ రావు ఏఈఈగా పనిచేసి సస్పెండ్ కాగా, అప్పటినుంచి తాగుడుకు బానిసై ఇంట్లో డబ్బులు డిమాండ్ చేసేవాడు. ఇవ్వకపోతే దాడికి దిగేవాడని భార్య పద్మావతి పేర్కొన్నట్లు చెప్పారు. 2017 జనవరి 27న మధ్యాహ్నం 2గంటల సమయంలో ఇంట్లోకి వచ్చి తనను డబ్బులు ఇవ్వమని ప్రేమ్‌సాగర్ రావు ఇంట్లో ఉన్న తనను మానసికంగా, శారీరకంగా వేధించాడని పద్మావతి సిరిసిల్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. విచారణ అనంతరం అధికారి లియకత్ అలీ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా, సీఎంఎస్ ఆర్ఎస్ఐ శ్రవణ్ యాదవ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ వేముల నరేశ్ ఆరుగురు సాక్షులను ప్రవేశపెట్టారు. ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెలుముల్ల సందీప్ వాదించగా, కేసు పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి ప్రవీణ్ నేరస్తుడైన కర్ణబత్తుల ప్రేమ్ సాగర్ రావుకు ఏడాది జైలు శిక్షతో పాటు రూ.2వేల జరిమానా విధించడం జరిగిందని సీఐ కృష్ణ తెలిపారు.



వేములవాడ సీనియర్ సివిల్ కోర్టులో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్‌ను బుధవారం సీనియర్ సివిల్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ) బొడ్డు ప్రశాంత్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలమొక్క అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు.
- - ప్రజానావ, వేములవాడ

## విద్యార్థుల్లో పర్యావరణ స్పృహ పెంచాలి

ఆర్జేడి సత్యనారాయణ రెడ్డి



**ప్రజానావ, వేములవాడ:** సామాజిక బాధ్యతగా పాఠశాల స్థాయి నుండే పర్యావరణ పరిరక్షణ పట్లప్రతి విద్యార్థిలో సామాజిక స్పృహ రగిలించాలని పాఠశాల విద్యాశాఖ సంయుక్త సంచాలకులు సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం రుద్రవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థుల తల్లిదండ్రులు- ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆకస్మికంగా విచ్చేసిన ఆర్జేడి సమావేశ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా ' ఎకో క్లబ్స్ ఫర్ మిషన్ లైఫ్' కార్యక్రమాల్లో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా భాగస్వాములు కావడం సంతోషదాయకమన్నారు. పచ్చదనం పెంపొందిస్తూ పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా ప్రతి మొక్కకు జియో ట్యాగ్ తో క్యూ ఆర్ కోడ్ ను జనరేట్ చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు మంచి పౌష్టికాహారంతో ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకుంటూ, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని తెలిపారు. వేసవిలో విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థుల నమోదుకు తల్లిదండ్రులు ముందుకు రావాలని కోరారు. 6 నుండి 9వరకు ప్రతి తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురేసి విద్యార్థులకు స్వర్ణ, రజత, కాంస్య పతకాలను ప్రదానం చేశారు. సిరిసిల్ల భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ పాఠశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనల్లో పాల్గొన్న 40మంది విద్యార్థులతో పాటు ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇద్దరికి జ్ఞాపికలను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవీలత, జిల్లా సైన్స్ అధికారి స్వదేశ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి బన్నాజీ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ లావణ్య, భారతి ఫౌండేషన్ బాధ్యురాలు దీక్ష, ఉపాధ్యాయులు మాధవి, తిరుపతి, ఝాన్సీ రాణి, శ్రీనివాస్, శశిలక్ష్మి, పద్మ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# డాడీస్ రోడ్ ఆప్ స్టిక్కర్ ప్రారంభించిన ఎస్పీ

ప్రజానావ, సిరసిల్ల: రాజన్న సిరిసిల్ల జిల్లాలో డాడీస్ రోడ్ ఆప్ స్టిక్కర్‌ను ఎస్పీ మహేశ్ బీ గితె బుధవారం ప్రారంభించారు. అనంతరం డాడీస్ రోడ్ ఆప్ నిజామాబాద్ జిల్లా ప్రతినిధి రాపెల్లి రాజలింగం వాహనాలు నడిపే వారికి డాడీస్ రోడ్ ఆప్ స్టిక్కర్ ఎలా ఉపయోగపడుతుందో వివరించారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికీ డాడీస్ రోడ్ స్టిక్కర్ రక్షణ కవచంలా పనిచేస్తుందని తెలిపారు. వాహనాలకు "డాడీస్ రోడ్ ఆప్" క్యూఆర్ కోడ్ స్టిక్కర్ వేసుకోవడం వల్ల ఎనిమిది రకాల ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. ప్రమాద సందేశం, రక్త నిధి, పార్కింగ్ సమస్య, పత్రములు భద్రపరచుట, రిమైండర్లు, లాక్ హెచ్చరిక, టోయింగ్ హెచ్చరిక వంటి ప్రయోజనాలున్నాయని తెలిపారు. అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్న మనిషి ప్రాణాలు కాపాడటమే "డాడీస్ రోడ్ యాప్" ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గం డిస్ట్రిబ్యూటర్ ముప్పిడి గంగారెడ్డి డాడీస్ రోడ్ సభ్యులు పాల్గొన్నారు.



# రాజన్న హుండీ ఆదాయం లెక్కింపు



**ప్రజానావ, వేములవాడ:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారి హుండీ లెక్కింపును బుధవారం ఆలయ ఓపెన్ స్లాబ్ వద్ద నిర్వహించగా 29 రోజుల హుండీ ఆదాయం రూ. 2కోట్ల,1లక్ష 53వేల 852 వచ్చింది. అలాగే మిశ్రమ బంగారం 184 గ్రాములు, వెండి 12.300 కిలో గ్రాములు సమకూరింది. హుండీ లెక్కింపు ఆలయ ఈఓ కే.వినోద్ రెడ్డి పర్యవేక్షణలో జరగ్గా, జగిత్యాల డివిజన్ సహాయ కమిషనర్ కార్యాలయం ఇన్‌స్పెక్టర్, ఎస్పీఎఫ్ సిబ్బంది పరిశీలనలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, శివరామకృష్ణ భజన మండలి సేవా సమితి వారు పాల్గొన్నారు.

### స్వామివారిని దర్శించుకున్న జిల్లా ప్రిన్సిపల్ జడ్జి..

వేములవాడ రాజన్నను బుధవారం జిల్లా ప్రిన్సిపల్ జడ్జి పీ.నీరజ దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అంతకుముందు జడ్జికి వేములవాడ సబ్ కోర్టు జడ్జి అజయ్, జూనియర్ సివిల్ జడ్జి జ్యోతి కిరణ్మయి, ఆలయ ఈఓ కే. వినోద్‌లు పూలమొక్క అందించి స్వాగతం పలికారు. ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చక స్వాములు జిల్లా జడ్జికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసి స్వామి వారి లడ్డూ ప్రసాదం అందజేశారు.



# ఆకాశ రామన్నా.. నీ ఆంతర్యమేమి!



- జమ్మికుంటలో ట్రెండింగ్‌గా అజ్ఞాత ఉత్తరాలు
- పోలీసు నిఘా నేత్రాలకు చిక్కని వైనం
- ప్రముఖులే టార్గెట్‌గా లేఖలు
- జిల్లా పోలీసుల ప్రత్యేక నిఘా.. త్వరలో బహిర్గతం కానున్న అజ్ఞాత వాసులు



**ప్రజానావ, జమ్మికుంట:** సహజంగా ఏదైనా వ్యవస్థలో, కార్యాలయాల్లో ఏదైనా అవినీతి, అక్రమాలు జరిగితే ఎవరైనా ఏం చేస్తారు? ప్రశ్నించే గొంతు ఉంటే నిలదీస్తారు. ప్రభుత్వ యంత్రాంగంలో అయితే ఉన్నతస్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తారు. కానీ జమ్మికుంట కూడా రూటే సెపరేటు.. ఇది వాణిజ్య, వ్యాపారాలు కొంచెం దండిగా జరిగే ప్రాంతం. లావాదేవీలు.. ఇతర వ్యవహారాలు కొంచెం ఎక్కువగానే ఉంటాయి. వీటిలో అప్పుడప్పుడు తప్పులు జరగడం, అవినీతి ఆరోపణలు సహజంగానే కనిపిస్తాయి. వీటిని దృష్టిలో పెట్టుకుని జమ్మికుంటలో ఒక దండుపాళ్యం వ్యవస్థ కొనసాగుతోంది. వీరు ఎవరో తెలియదు.. ఎక్కడా ధైర్యంగా నిలదీయరు. అలా అని అవినీతి, అక్రమాలను వెలికితీసే ఘనులా అంటే అదీ కాదు.. కేవలం బ్లాక్ మెయిల్ బ్యాచ్... ఆకాశ రామన్న లేఖల ద్వారా ప్రముఖుల పేర్లతో ఉత్తరాలు రాస్తూ వారి పరువు, ప్రతిష్టలను తీయడమే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నారు. తెరవెనక ఆకాశ రామన్న ఉత్తరాలను ప్రచారం చేసి తమకు కావాల్సిన పనులను చక్కబెట్టుకుంటున్నారు. జమ్మికుంట పట్టణంలో సుమారు పదేళ్లుగా ఇదే వ్యవహారం నడుస్తోంది. ఆకాశ రామన్న పేరుతో వస్తున్న ఉత్తరాల వెనక ఉన్న దండుపాళ్యం దండును పట్టుకోవడం పోలీసులకు సవాలుగా మారుతోంది.

### ప్రచారంలో ఇదీ..

జమ్మికుంటలో ఆర్థికంగా, రాజకీయంగా, సమాజంలో పలుకుబడి ఉన్న వ్యక్తులను టార్గెట్ చేస్తూ ఆకాశ రామన్న ఉత్తరాలు వస్తున్నాయి. వారి వ్యాపార, రాజకీయ, కుటుంబ వ్యవహారాల్లో ఉన్న వ్యక్తిగత సమస్యలను బహిర్గతం చేస్తూ అజ్ఞాతంగా ఆకాశ రామన్న పేరుతో వాళ్ల పరువుని బజారుకీడుస్తున్నారు. ఇదంతా వారి వ్యక్తిగత కక్షలను దృష్టిలో పెట్టుకుని ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. పదేళ్లుగా జమ్మికుంటలో ఇదే వ్యవహారం నడుస్తుండడంపై జమ్మికుంట ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. పోలీసులకు సైతం ఈ వ్యవహారం తలనొప్పిగా మారినట్లు జమ్మికుంటలో చర్చనీయాంశమవుతోంది. గత మూడు-రోజుల క్రితం అయ్యప్ప ఆలయానికి సంబంధించి ఆకాశ రామన్న ఉత్తరాలు రావడంతో జిల్లా పోలీసు అధికారి ఆరా తీసినట్లు తెలిసింది. ఆకాశ రామన్న వ్యవహార శైలిలో చాలామంది మానసిక వేధింపులకు గురవుతున్నట్లు స్థానికంగా గుసగుసలు వినిపిస్తున్నాయి. జమ్మికుంటలో ట్రెండింగ్ గా కొనసాగుతున్న ఆకాశ రామన్నల వ్యవహారాన్ని పోలీసులు ఎలా ఛేదిస్తారో వేచి చూడాల్సిందే.

# అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు అందాలి

- లబ్ధిదారులకు ఇసుక ఉచితం.. రవాణా ఛార్జీలు చెల్లించాలి
- పైలట్ ప్రాజెక్టు గ్రామాలు, వార్డుల్లో లక్ష్యం పూర్తి చేయాలి
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలతో వీడియో కాన్ఫరెన్స్



**ప్రజానావ, సిరిసిల్ల:** ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు అందించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. పైలెట్ ప్రాజెక్ట్ గ్రామాలు, వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి బుధవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని మండలాలు, మున్సిపాలిటీల వారిగా ఇండ్ల నిర్మాణాల పురోగతి పై ఆరా తీశారు. ఎందుకు లక్ష్యం చేరుకోలేదో వివరాలు అడిగి తెలుసుకొని, త్వరగా ఎలా పూర్తిచేయాలో సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలనేది రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ఆశయమని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రామ, కమిటీలు గుర్తించిన వారితో పాటుగా ఎవరైనా నిరుపేదలు ఉంటే పూర్తి వివరాలు తీసుకొని ఇండ్లు ఇవ్వాలని సూచించారు. గ్రామాలు, వార్డుల్లో గతంలో నిర్మించి మధ్యలో వదిలేసిన గృహాలను ఇందిరమ్మ ఇండ్ల పథకంలో చేర్చవద్దని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వాటిపై తర్వాత నిర్ణయం తీసుకుంటామని వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తుందని తెలిపారు. రవాణా ఛార్జీలు మాత్రమే లబ్ధిదారు చెల్లించాలని పేర్కొన్నారు.

### అధికారులు సమన్వయంతో పనిచేయాలి

పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక అయిన గ్రామాలు, వార్డుల్లో లక్ష్యం మేరకు నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ మేరకు అధికారులు సమన్వయంతో పని చేసి ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తయ్యేలా చూడాలని తెలిపారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో అధికారులు నిత్యం క్షేత్ర స్థాయిలో పర్యటించి, అర్హులకు ఇండ్ల నిర్మాణాలపై సూచనలు అందించాలని, పనులు వేగంగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి, సర్వే వివరాలు ప్రతి రోజూ సాయంత్రం తమకు పంపించాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, పీడీ హౌసింగ్ శంకర్, డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ రజతోత్సవ సభ స్థలాన్ని సందర్శించిన ఎంపీ రవిచంద్ర

**ప్రజానావ, వరంగల్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డా.బండా ప్రకాశ్ ముదిరాజ్, మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనచారి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావులతో కలిసి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర బుధవారం మధ్యాహ్నం ఎల్కతుర్తిలో రజతోత్సవ సభాస్థలిని సందర్శించారు. బీఆర్ఎస్ రజతోత్సవాన్ని పురస్కరించుకుని హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో పార్టీ వ్యవస్థాపన దినోత్సవం సందర్భంగా ఈనెల 27న భారీ బహిరంగ సభ నిర్వహించనుంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించేందుకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఎల్కతుర్తి సభాస్థలిని సందర్శించారు. ఇక్కడ కొనసాగుతున్న పనులు, వేదిక నిర్మాణం, వాహనాల పార్కింగ్ కోసం ఉద్దేశించిన స్థలాన్ని, లైటింగ్ ఏర్పాట్లను ఎంపీ రవిచంద్ర వీరితో కలిసి పరిశీలించారు. కేటీఆర్ సభాస్థలి వద్ద విలేకరులతో మాట్లాడడానికి ముందు నాయకులు, గులాబీ శ్రేణులతో కలిసి జమ్ముకాశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాదుల ఊచకోతలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. వీరివెంట ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి రవీందర్ రావు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి డా.తాటికొండ రాజయ్య, మాజీ మంత్రులు రెడ్యానాయక్, సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి, నన్నపనేని నరేందర్, గండ్ర వెంకట రమణారెడ్డి, శంకర్ నాయక్, పార్టీ నాయకులు బాలమల్లు, గెల్లు శ్రీనివాస్ యాదవ్, వాసుదేవ రెడ్డి, సతీష్ రెడ్డి,రాఘవ,అమృత్ చౌహాన్, యాకూబ్ రెడ్డి తదితరులున్నారు.



# సన్‌రైజర్స్‌పై ముంబై భారీ విజయం

## అర్ధ శతకంతో మెరిసిన హిట్‌మ్యాన్..



**ప్రజానావ, హైదరాబాద్:** ఐపీఎల్ 18వ సీజన్‌లో ముంబై ఇండియన్స్ జోరు కొనసాగుతోంది. ఓటమితో సీజన్‌ను మొదలెట్టిన ముంబై.. వరుసగా నాలుగో విజయంతో ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చింది. బుధవారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను పాండ్యా సేన 7 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. కమిన్స్ బృందం తడబడిన చోట ముంబై ఓపెనర్ రోహిత్ శర్మ(70) ఖతర్నాక్ బ్యాటింగ్ చేశాడు. 36 బంతుల్లోనే అర్ధ శతకం సాధించాడు. సూర్యకుమార్ యాదవ్(40 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. జీషన్ బౌలింగ్‌లో మిస్టర్ 360 రెండు బౌండరీలతో ముంబైకి ఐదో విజయాన్ని కట్టబెట్టాడు. దాంతో.. ముంబై మూడో స్థానానికి ఎగబాకగా.. ఆరెంజ్ ఆర్మీ 9వ స్థానంలోనే ఉండిపోయింది. సన్‌రైజర్స్‌ను 143 పరుగులకే కట్టడి చేసిన ముంబై ఇండియన్స్‌కు శుభారంభం దక్కలేదు. ఫామ్‌లో ఉన్న ఓపెనర్ రియాన్ రికెల్టన్(11)ను జయాద్కాట్ రిటర్న్ క్యాచ్‌తో వెనక్కి పంపాడు. ఆ తర్వాత విల్ జాక్స్(22) అండగా రోహిత్ శర్మ(70) ఆరెంజ్ ఆర్మీ బౌలర్లను ఉతికేశాడు. ఈ ఇద్దరూ ఫోర్లు, సిక్సర్లతో చెలరేగగా ముంబై 6 ఓవర్లలోనే 56 పరుగులు చేసింది. ముంబైని గెలుపు దిశగా నడిపిస్తున్న ఈ జోడీని జీషన్ విడదీశాడు. ధాటిగా ఆడుతున్న జాక్స్‌ను పెవిలియన్ పంపాడు. దాంతో, 77 వద్ద రెండో వికెట్ పడింది. అనంతరం సూర్యకుమార్ యాదవ్(40).. తన మార్క్ షాట్లతో అలరిస్తూ లక్ష్యాన్ని కరిగించాడు. అర్ధ శతకం తర్వాత జోరు పెంచిన రోహిత్.. విజయానికి 14 పరుగుల దూరంలో ఔటయ్యాడు. తిలక్ వర్మ(2)తో కలిసి సూర్య లాంఛనం ముగించాడు. జీషన్ వేసిన 16వ ఓవర్లో రెండు ఫోర్లతో ముంబైని గెలిపించాడు. దాంతో, పాండ్యా సేన వరుసగా నాలుగో విజయంతో 10 పాయింట్లు సాధించింది.

**క్లాసెన్, అభినవ్ చెలరేగగా..**

పద్దెనిమిదో సీజన్‌లో అనిశ్చితికి కేరాఫ్‌గా మారిన సన్‌రైజర్స్ భారీ మూల్యం చెల్లించుకుంది. కీలకపోరులో ముంబై ఇండియన్స్ చేతిలో చిత్తుగా ఓడిపోయింది. మొదట ముంబై పేసర్ల ధాటికి టాపార్డర్ విఫలంకావడంతో.. 35 పరుగులకే సగం వికెట్లు కోల్పోయిన ఆరెంజ్ ఆర్మీని హెన్రిచ్ క్లాసెన్(71) ఆదుకున్నాడు. ఒత్తిడిలోనూ ఖతర్నాక్ హాఫ్ సెంచరీ బాదిన అతడు ఇంప్యాక్ట్ ప్లేయర్ అభినవ్ మనోహర్(43)తో కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. క్రీజులో పాతుకుపోయిన ఈ ఇద్దరూ.. ముంబై బౌలర్లపై విరుచుకుపడుతూ ఐదో వికెట్‌కు 99 రన్స్ జోడించారు. దాంతో, వందలోపే కుప్పకూలేలా కనిపించిన సన్‌రైజర్స్ నిర్ణీత ఓవర్లలో7 వికెట్ల నష్టానికి 143 పరుగులు స్కోర్ చేయగలిగింది.

## ప్లేఆఫ్స్ రేసులో ముందంజలో ఢిల్లీ



**న్యూఢిల్లీ:** ఈ సీజన్‌లో అత్యంత విజయవంతమైన జట్టుగా ఢిల్లీ క్యాపిటల్స్ దూసుకెళ్తోంది. లక్నో సూపర్ జియాంట్స్‌ను చిత్తుగా ఓడించి మరో ఘన విజయాన్ని ఢిల్లీ ఖాతాలో వేసుకుని ప్లేఆఫ్స్ రేసులో ముందంజలో నిలిచింది. అంచనాలకు మించి రాణిస్తూ అత్యంత విజయవంతమైన జట్టుగా ఈ సీజన్‌లో గుర్తింపు పొందుతున్న ఢిల్లీ క్యాపిటల్స్ మరో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. లక్నో సూపర్ జియాంట్స్‌ను ఢిల్లీ మట్టికరిపించింది. అతి తక్కువ స్కోర్ నమోదైన మ్యాచ్‌ను సునాయాసంగా ఢిల్లీ మ్యాచ్‌ను చేజిక్కించుకుంది. అభిషేక్ పరేల్, కేఎల్ రాహుల్ చక్కటి భాగస్వామ్యంతో ఢిల్లీకి కీలక విజయం దక్కింది. లక్నోను 13 బంతులు మిగిలి ఉండగానే 8 వికెట్ల తేడాతో ఢిల్లీ మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన లక్నో సూపర్ జియాంట్స్ అతికష్టంగా 159 పరుగులు చేసింది. అది కూడా ఆరు వికెట్ల నష్టానికి కావడం గమనార్హం. ఐడెన్ మర్‌క్రమ్, మిచెల్ మార్ష్ మినహా మిగతా బ్యాటర్లు భారీ స్కోర్ చేయలేకపోయారు. 33 బంతుల్లో 2 ఫోర్లు, మూడు సిక్సర్లతో మర్‌క్రమ్ 52 పరుగులు చేయగా.. 36 బంతుల్లో 45 పరుగులు మార్ష్ చేశాడు. ఆఖరులో ఆయూశ్ బదౌనీ 36 పరుగులతో రాణించడం కారణంగా జట్టు గౌరవప్రదమైన స్కోర్ చేసింది. పూరన్ (9), అబ్దుల్ సమద్ (2), డేవిడ్ మిల్లర్ (14) తక్కువ పరుగులకే ఔటవగా.. కెప్టెన్ రిషబ్ పంత్ డకౌట్ కావడం గమనార్హం. ఢిల్లీ బౌలర్లు లక్నో బ్యాటర్లను చెడుగుడు ఆడేసుకున్నారు. ఎవరూ కూడా భారీ ఇన్నింగ్స్ చేయడానికి బౌలర్లు అవకాశం ఇవ్వలేదు. చక్కటి బౌలింగ్‌తో ప్రత్యర్థిని తక్కువ పరుగులకు పరిమితం చేశారు. ముకేశ్ కుమార్ నాలుగు వికెట్లు తీసి ప్రత్యర్థిపై ప్రకోపం చూపాడు. చమీరా, మిచెల్ స్టార్క్ తలా ఒక్కో వికెట్ పడగొట్టారు. అతి తక్కువ లక్ష్యాన్ని ఢిల్లీ బ్యాటర్లు ఉఫ్ అని ఊదేశారు. 17.5 ఓవర్లకు 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 161 పరుగులు సాధించింది. కరుణ్ నాయర్ 15 పరుగులకే పరిమితమవగా.. అభిషేక్ పరేల్, కేఎల్ రాహుల్ చక్కటి భాగస్వామ్యంతో జట్టుకు విజయాన్ని అందించారు. అభిషేక్ 36 బంతుల్లో 51 పరుగులు చేసి సత్తా చాటగా.. 42 బంతుల్లో 57 స్కోర్‌ను కేఎల్ రాహుల్ నమోదు చేశాడు. కెప్టెన్ అక్షర్ పటేల్ చక్కటి భాగస్వామ్యాన్ని రాహుల్‌తో నెలకొల్పుతూనే 34 పరుగులు చేసి జట్టుకు విజయాన్ని అందించాడు. భారీ స్కోర్ చేయలేక బ్యాటర్లు విఫలమవగా.. వికెట్లు తీయలేక లక్నో సూపర్ జియాంట్స్ బౌలర్లు తుస్సుమనిపించారు. ఐడెన్ మర్‌క్రమ్ 2 వికెట్లు మాత్రమే తీసి సత్తా చాటాడు. ప్లేఆఫ్స్ దశకు సమయం ముంచుకొస్తుండడంతో జట్లు తమ ప్రదర్శనపై భారీ వ్యూహాలు రచిస్తున్నారు. ఈ క్రమంలో ఢిల్లీ క్యాపిటల్స్ అదరగొడుతూ తాజా మ్యాచ్ విజయంతో ఆరు గెలుపులను ఖాతాలో వేసుకుంది. ఆడిన 8 మ్యాచుల్లో రెండు పరాజయం పొందింది. లక్నో సూపర్‌జియాంట్స్ మ్యాచ్‌లు తగ్గిపోతుండగా జట్టు మాత్రం ముందుకుపోనంటోంది. ఆడిన 9 మ్యాచ్‌ల్లో 4 ఓటములు పొందగా.. ఐదు విజయాలను అందుకుంది. తాజా మ్యాచ్‌లో ఓడిపోయినా కూడా తర్వాతి మ్యాచ్‌ల్లో అదరగొడతామని లక్నో ఆటగాళ్లు చెబుతుండగా.. మరికొన్ని విజయాలు తోడయితే లక్నోను ఎవరూ ఆపేతరం కాదు.

## ఐపీఎల్‌పై తమ నిఘా ఎప్పుడూ ఉంటుంది

**రాజస్థాన్ క్రికెట్ పై ఆరోపణలలో ఎలాంటి నిజం లేదు**

**ఫిక్సింగ్ ఆరోపణలపై బీసీసీఐ స్పష్టత**

**ముంబై:** ఐపీఎల్‌లో ఫిక్సింగ్ ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. హైదరాబాద్‌కి చెందిన ఓ వ్యాపారవేత్త.. మ్యాచ్ ఫిక్సింగ్ కు పాల్పడేందుకు ప్రయత్నిస్తున్నాడని బీసీసీఐ హెచ్చరించిన కొద్ది రోజుల్లోనే, సొంత జట్టుపై రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ కమిటీ కన్వీనర్ జయదీప్ బిహానీ ఫిక్సింగ్ ఆరోపణలు చేయడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ ఆరోపణలపై తాజాగా బీసీసీఐ స్పందించింది. ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ కు బ్యాడ్ టైమ్ నడుస్తోంది. ఇప్పటి వరకు 8 మ్యాచులు ఆడగా.. కేవలం రెండు మ్యాచుల్లో మాత్రమే గెలిచింది. పైగా చేతివరకు వచ్చిన విజయాలను కూడా చేజార్చుకుంటోంది. రీసెంట్ గా ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లపై తక్కువ పరుగుల తేడాతో ఓడింది ఆర్ఆర్. ఆఖరి ఓవర్లో కనీస పరుగులు చేయలేక పరాజయం పొందింది. దీంతో రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ కమిటీ కన్వీనియర్ జయదీప్ బిహానీ షాకింగ్ కామెంట్స్ చేశారు. రాజస్థాన్ రాయల్స్ జట్టుపై ఫిక్సింగ్ ఆరోపణలు చేశాడు. చిన్నపిల్లలు కూడా దీన్ని ఫిక్సింగ్ మ్యాచ్ అంటారని వ్యాఖ్యానించాడు. దీనిపై ఉన్నత స్థాయి విచరణ జరపాలంటూ డిమాండ్ చేశాడు. అయితే ఈ ఫిక్సింగ్ ఆరోపణలపై బీసీసీఐ తాజాగా స్పందించింది. ఐపీఎల్‌పై తమ నిఘా ఎప్పుడూ ఉంటుందని, రాజస్థాన్ క్రికెట్ చేసిన ఆరోపణలలో ఎలాంటి నిజం లేదంటూ బీసీసీఐ వర్గాలు స్పష్టత ఇచ్చాయి."రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ లో త్వరలోనే ఎన్నికల జరగబోతున్నాయి. దీని చుట్టూ ఎంతో డ్రామా జరుగుతోంది. ప్రతిఒక్కరికీ అటెన్షన్ కావాలి. ఇప్పటికే బీసీసీఐ అవినీతి నిరోధక విభాగం 24 గంటల పాటూ ఐపీఎల్‌పై కన్నేసి ఉంచింది. రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదు." అని బీసీసీఐకి చెందిన ఓ అధికారి తెలిపారు. కాగా, ఈ ఐపీఎల్ సీజన్ లో రాజస్థాన్ రాయల్స్ ఆరంభం నుంచే మెరుగైన ప్రదర్శన చేయలేకపోతుంది. దీంతో రాజస్థాన్ మ్యాచ్‌లను వీక్షించే ప్రేక్షకులు తగ్గిపోయారు. సాధారణంగా రాజస్థాన్ మ్యాచ్‌లకు 1800 టికెట్ల కన్నా ఎక్కువగా అమ్ముడుపోయేవి. కానీ ఇప్పుడు వెయ్యి నుంచి 1200 వరకే టికెట్లు అమ్ముడుపోతున్నాయని తెలిసింది.

## బ్రేకుల్లేని బుల్డోజర్.. సాయి సుదర్శన్



**న్యూఢిల్లీ:** కాటేరమ్మ కొడుకులు వస్తుంటారు.. పోతుంటారు.. కానీ ఈ సలారోడు మాత్రం వస్తే పాతుకుపోతాడు. ఫామ్ కోల్పోవడం అన్న మాటుండదు. బరిలోకి దిగితే ప్రత్యర్థులు బెంబేలెత్తిపోవాల్సిందే. మరి మేము ఎవరి గురించి మాట్లాడుతున్నాం అని అనుకుంటున్నారా.? అతడు మరెవరో గుజరాత్ ఓపెనర్ సాయి సుదర్శన్. ఐపీఎల్ 2025లో గుజరాత్ వరుస విజయాలు సాధిస్తోందంటే.. దానికి మూలకారణం సాయి సుదర్శన్. ఓపెనర్‌గా దిగి మంచి ఇన్నింగ్స్‌లు ఆడుతూ.. తన జట్టుకు అద్భుత విజయాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్. మంగళవారం కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ మరో అర్ధ సెంచరీతో అదరగొట్టాడు. ఇప్పటిదాకా మొత్తం 8 మ్యాచ్‌లు ఆడిన గుజరాత్ 6 మ్యాచ్‌లు గెలిచి.. కేవలం 2 మ్యాచ్‌లు మాత్రమే ఓడిపోయింది. పాయింట్ల పట్టికలో 12 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. 74, 63, 49, 5, 82, 56, 36, 52.. సుదర్శన్ ఈ సీజన్‌లో మొత్తంగా 8 మ్యాచ్‌లు ఆడి.. 417 పరుగులు చేశాడు. ఇందులో 5 అర్ధ సెంచరీలు ఉండగా.. అత్యధిక వ్యక్తిగత స్కోర్ 82గా ఉంది. అలాగే ఈ ఇన్నింగ్స్‌లలో మొత్తంగా 42 ఫోర్లు, 15 సిక్సర్లు బాదాడు. ఆరెంజ్ క్యాప్‌ను సొంతం చేసుకున్నాడు. మిగిలిన డొమెస్టిక్ ఆటగాళ్ల కంటే సుదర్శన్ మిస్టర్ కన్సిస్టెంట్‌గా ఐపీఎల్‌లో కొనసాగుతున్నాడని మాజీ క్రికెటర్లు ప్రశంసలు కురిపించారు. కచ్చితంగా ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌కు బీసీసీఐ సాయి సుదర్శన్‌ను ఎంపిక చేయాలని క్రికెట్ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

## కేఎల్ రాహుల్ అద్భుతమైన బ్యాటింగ్



**లక్నో:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో భాగంగా 40వ మ్యాచ్‌లో, ఢిల్లీ క్యాపిటల్స్ లక్నో సూపర్ జెయింట్స్‌ను 8 వికెట్ల తేడాతో ఓడించింది. టాస్ ఓడిపోయి ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్, ఐడెన్ మార్క్రామ్ తుఫాను హాఫ్ సెంచరీతో 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. ఇక ఛేజింగ్‌లో అభిషేక్ పోరెల్, కేఎల్ రాహుల్ అద్భుతమైన బ్యాటింగ్ ఆధారంగా ఢిల్లీ 160 పరుగుల లక్ష్యాన్ని సులభంగా చేరుకుంది. ఈ విజయంతో ఢిల్లీ క్యాపిటల్స్ పాయింట్ల పట్టికలో భారీ ఆధిక్యాన్ని సాధించింది. అక్షర్ పటేల్ కెప్టెన్సీలో, ఢిల్లీ క్యాపిటల్స్ ప్రదర్శన అద్భుతంగా ఉంది. ఐపీఎల్ 2025లో తమ 8వ మ్యాచ్ ఆడుతున్న ఢిల్లీ.. ఈ సీజన్‌లో ఆరో విజయాన్ని సాధించింది. ఇప్పటి వరకు ఆడిన 8 మ్యాచ్‌ల్లో కేవలం రెండు మ్యాచ్‌ల్లో మాత్రమే ఓడిపోయింది. ఈ విజయంతో ఢిల్లీ ఇప్పుడు 12 పాయింట్లకు చేరుకుంది. కానీ, ఇప్పటికీ రెండవ స్థానంలో ఉంది. ఎందుకంటే, గుజరాత్ మొదటి స్థానంలో ఉంది. దీని నికర రన్ రేట్ ప్రస్తుతం ఢిల్లీ కంటే కొంచెం మెరుగ్గా ఉండడమే ఇందుకు కారణం. ఈ టోర్నమెంట్‌లో లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్ మిశ్రమ ప్రదర్శన కనబరిచాడు. ఈ సీజన్‌లో పంత్ సేన ఇప్పటివరకు 9 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 5 మ్యాచ్‌లు గెలిచి 4 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. పాయింట్ల పట్టికలో ( 10 పాయింట్లతో ఐదవ స్థానంలో కొనసాగుతోంది. లక్నోకు ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించాలంటే, ఆ జట్టు మిగిలిన మ్యాచ్‌లలో కనీసం 4 మ్యాచ్‌లను గెలవాల్సి ఉంటుంది. అయితే, ఇది అంత సులభం కాదు. ఎందుకంటే, తదుపరి కొన్ని మ్యాచ్‌లు లక్నో వెలుపల జరగనున్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్ విజయంతో, ప్లేఆఫ్స్ కోసం రేసు గతంలో కంటే మరింత ఆసక్తికరంగా మారింది. గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ జట్లు 12 పాయింట్లతో మొదటి, రెండవ స్థానాల్లో ఉన్నాయి. అయితే నంబర్ 3, నంబర్ 4 స్థానాల కోసం పోరాటం ఇంకా కొనసాగుతోంది. ముంబై ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్స్, పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు ఇంకా అగ్రస్థానానికి చేరుకునే అవకాశం ఉండగా, డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా కూడా ప్లేఆఫ్ రేసులో కొనసాగుతోంది. అదే సమయంలో, రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ ఇప్పటివరకు 6 మ్యాచ్‌ల్లో ఓడిపోయాయి. దీంతో ప్లేఆఫ్స్‌కు చేరుకోవాలనే ఈ రెండు జట్ల కల దాదాపుగా ముగిసినట్లే.

## ఉగ్రదాడిపై స్పందించిన క్రికెటర్లు

**న్యూఢిల్లీ:** జమ్ముకశ్మీర్‌లోని పవాల్గాం ఉగ్రదాడి ఘటనపై భారత్ క్రికెట్ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనను వ్యతిరేకిస్తూ ఐపీఎల్‌లో 2025 సన్‌రైజర్స్, ముంబయి మధ్య జరిగే 41వ మ్యాచ్‌లో ఉగ్రదాడి ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి బీసీసీఐ నివాళులర్పించనుంది. ప్లేయర్లు, అంపైర్లు చేతులకు నల్లటి ఆర్మ్‌బ్యాండ్‌ను కనిపిస్తారు. అలాగే మ్యాచ్‌కు ముందు ఒక నిమిషం మౌనం పాటిస్తారు. మైదానంలో చీర్‌గల్స్ కూడా ఉండరు. ఇక ఉగ్రదాడిపై భారత క్రికెటర్లు స్పందించారు. ముష్కరుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తూ టీమ్ ఇండియా కోచ్, ప్రస్తుత, మాజీ క్రికెటర్లు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. " మృతుల కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నా. ఘటనకు సంబంధించిన బాధ్యులు మూల్యం చెల్లించుకుంటారు. దీనిపై భారత్ తీవ్రంగా స్పందిస్తుందని టీమ్‌ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్ అన్నారు. కశ్మీర్‌లో అమాయక పర్యటకులపై జరిగిన దాడి దారుణమైమది. ఆ ఘటన తీవ్రంగా బాధించింది. ఇలాంటి దుఃఖ సమయంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నా. వారి ప్రార్థిస్తున్నాం. పర్యటకులపై ఇటువంటి హింసాత్మక చర్యలకు పాల్పడటం మానవాళికి అవమానకరమని టీమ్‌ఇండియా మాజీ ప్లేయర్, బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ అన్నాడు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..








# హిట్-3 ప్రమోషన్‌లో నాని బిజీ



టాలీవుడ్ హీరో నాచురల్ స్టార్ నాని ప్రస్తుతం ఒక వైపు నిర్మాతగా సినిమాలు తెరకెక్కిస్తూనే మరొకవైపు హీరోగా వంసగా సినిమాల్లో నటిస్తున్నాడు. అందులో విడుదలకు సిద్ధంగా ఉన్న చిత్రం 'హిట్ 3'. గతంలో విడుదల అయిన రెండు సినిమాలకు కొనసాగింపుగా దీనిని తెరకెక్కించారు. హిట్ ఫ్రాంచైజీలో తొలి రెండు చిత్రాలు ఇన్వెస్టిగేషన్ తరహాలో తీస్తే, ఇప్పుడు రాబోతున్న 'హిట్ 3' మాత్రం యాక్షన్, రక్తపాతం అనేలా తీశారు. ఇప్పటికే పిల్లలు సినిమా చూసేందుకు రావొద్దని నాని క్లారిటీ కూడా ఇచ్చేశారు. అయితే మే 1న పాన్ ఇండియా లెవెల్ లో ఈ సినిమా విడుదల కానున్న సందర్భంగా, గత కొద్ది రోజులుగా సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో భాగంగా బిజీ బిజీగా ఉన్నారు నాని. వరుస ఇంటర్వ్యూలలో పాల్గొంటు మూవీకి సంబంధించిన విషయాలు పంచుకుంటున్నాడు. ఇందులో భాగంగా తాజాగా ఓ మీడియాతో ముచ్చటించిన నాని దర్శకుడు శైలేష్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'శైలేష్ ఫస్ట్ షెడ్యూల్‌లో చాలా మొహమాట పడేవాడు. అన్నింటికీ నన్ను మెంటార్‌లా చూసి అన్నీ నన్ను అడిగేవాడు. నన్నేం అడగకు అని ఒక్కసారి గట్టిగా క్లాస్ పీకాను. నీకు మంచి సినిమా సెన్స్ ఉందని చెప్పాను. అప్పటి నుంచి రెచ్చిపోయాడు' అని నాని చెప్పుకొచ్చాడు. ఇకపోతే హిట్ 3 లో నాని హీరోగా నటించడంతో పాటు- నిర్మాతగా కూడా వ్యవహరించిన విషయం తెలిసిందే. ఇక ఈ మూవీతో కూడా నాని సక్సెస్ సాధిస్తాననే నమ్మకంగా ఉన్నారు. ప్రమోషనల్ కంటెంట్ చూస్తుంటే నాని నమ్మకం నిజమయ్యేలా కనిపిస్తుంది.

# 796లో కీర్తి సురేష్‌కి చోటు!



'మహానటి' ఫేం కీర్తి సురేష్ బేబీ జాన్ సినిమాతో హిందీలో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా నిరాశ పరిచిన హిందీలో ఆఫర్లను సొంతం చేసుకుంటూనే ఉంది. ప్రస్తుతం ఒక హిందీ వెబ్ సిరీస్‌లో నటిస్తున్న కీర్తి సురేష్ ప్రస్తుతం రెండు హిందీ సినిమాలకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయని తెలుస్తోంది. కాస్త గ్యాప్ తీసుకున్న వెంకీ అట్లూరి తదుపరి సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ మొదలు పెట్టాడు. సినీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం తమిళ్ స్టార్ హీరో సూర్యతో వెంకీ సినిమా ఉండబోతుంది.సితార ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో ద్వి భాష చిత్రంగా రూపొందబోతున్న ఈ సినిమాకు '796 సీసీ' అనే టైటిల్‌ను ఖరారు చేశారని తెలుస్తోంది. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మారుతి కార్ల కంపెనీ భారతదేశంకు రావడం వెనుక జరిగిన ఒక ఆసక్తికర కథాంశంను ఈ సినిమాతో దర్శకుడు చూపించబోతున్నాడు. 796 సీసీ అనేది మారుతి కారు ఇంజన్ కెపాసిటీని చూపిస్తుందని సమాచారం అందుతోంది. సూర్య గతంలో ఆకాశమే నీ హద్దురా అనే బయోపిక్‌ను చేశాడు. ఆ సినిమాకు మంచి స్పందన దక్కింది. ఈ సినిమా మాత్రం పూర్తి స్థాయి బయోపిక్ కాకుండా వాస్తవ ఘటనలను తీసుకుని కల్పిత పాత్రలతో, కల్పిత సన్నివేశాలతో రూపొందించబోతున్నారట

# హరిహర వీరమల్లు కోసం పవన్ డేట్స్

## త్వరగా పూర్తి చేసే పనిలో యూనిట్



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ప్రజెంట్ ఇటు రాజకీయాల్లో బిజీగా ఉంటూనే.. ఒప్పుకున్న సినిమాలను ఒక్కొక్కటిగా పూర్తి చేసే ప్రయత్నంలో ఉన్నాడు. ఇందులో భాగంగా అత్యంత ఆలస్యం అవుతున్న సినిమా అంటే 'హరిహర వీరమల్లు'. ఈ ప్రాజెక్ట్ అనౌన్స్ చేసి ఐదేళ్లు దాటింది. ప్రకటించిన కొన్ని నెలలకే షూట్ కూడా మొదలుపెట్టారు. కానీ రెండు భాగాలుగా అనుకున్న ఈ చిత్రంలో పార్ట్-1 కూడా పూర్తి కాలేదు. పలుమార్లు షూటింగ్‌కు బ్రేక్ పడుతూనే.. మధ్యలో దర్శకుడు కూడా మారారు. దీంతో ఇప్పుడంతలో ఈ సినిమా రిలీజ్ కాదని పవన్ అభిమానుల్లో నిరాశ మొదలైంది. కానీ తాజాగా ఓ న్యూస్ వైరల్ అవుతుంది.. సమాచారం ప్రకారం 'హరిహర వీరమల్లు' కోసం పవన్ కాల్ షీట్స్ కేటాయించాడట. మేలో ఇంకొన్ని రోజుల్లోనే పవన్ షూట్‌కు హాజరు కానున్నాడట. ఆయనో పది రోజులు వరుసగా చిత్రీకరణకు వస్తే బ్యాలెన్స్ షూట్ అంతా అయిపోతుంది. మాట అయితే ఇచ్చాడు కానీ పవన్ వచ్చే వరకు ఏదీ గ్యారెంటీ- లేదు కాబట్టి కొత్త రిలీజ్ డేట్ ప్రకటించడం లాంటిదేమీ చేయట్లేదు చిత్ర బృందం. ఇక ఈ సినిమాలో అందాల భామ నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోండగా బాబీ డియోల్, నోరా ఫతేహి ఇతర ముఖ్య పాత్రపోషిస్తున్నారు. ఈ సినిమాకు ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఏఎం.రత్నం ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.

# మృణాల్ అనుకోని అతిథికి హాయ్..!

'సీతారామం' బ్యూటీ మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం అడవి శేష్‌తో కలిసి 'డెకాయిట్' సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. తెలుగులో మరికొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. అయితే హిందీలో మాత్రం ఈమె దాదాపు అర డజను సినిమాలు చేస్తుంది. అందులో కొన్ని షూటింగ్ దశలో ఉంటే కొన్ని చర్చల దశలో ఉన్నాయి. రాబోయే ఏడాది కాలంలో నాలుగు అయిదు సినిమాలతో ఈ అమ్మడు ప్రేక్షకుల ముందుకు వచ్చేంత బిజీగా ఉంది. వరుస సినిమాలతో బిజీ బిజీగా ఉన్న మృణాల్ ఠాకూర్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. మరోసారి తన ఫోటోను షేర్ చేయడం ద్వారా ఈ అమ్మడు వార్తల్లో నిలిచింది.ఈసారి తన క్లోజప్ ఫోటోను షేర్ చేసి ఫేస్ పై ఉన్న మొటిమను చూపించింది. సాధారణంగా హీరోయిన్స్, సెలబ్రిటీలు మొటిమలను దాచేందుకు శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. అలాంటిది మృణాల్ ఠాకూర్ తన మొటిమను చూపించడంతో పాటు, ఆ మొటిమకు హాయ్ అంటూ ఫన్నీ పోస్ట్‌ను షేర్ చేసింది. హాయ్ పింపుల్, నువ్వు వెళ్లేది ఎప్పుడు..? నాకు త్వరలోనే షూట్ ఉంది అంటూ స్మైల్ ఈమోజీలను షేర్ చేసింది. కనిపించి కనిపించకుండా ఉన్న ఆ మొటిమను గురించి ఆందోళన చెందకుండా చాలా సింపుల్‌గా ఆ మొటిమకు సంబంధించిన విషయాన్ని తీసుకున్న మృణాల్ ఠాకూర్‌ను ఆదర్శంగా తీసుకోవాలంటూ కొందరు కామెంట్ చేస్తున్నారు.




Printed, Published and Owned by Adula Thirupathi, and Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, and Published from 2-5-23, Mudhiraj street,Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. Editor: Adula Thirupathi. RNI NO : TELTEL/2023/87657 Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277.